జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 77 విశాఖపట్నం | బుధవారం 08 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## రైతు భరోసా నిధులు విడుదల చేసిన జగన్



అనంతపురం : ఏపీలో తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు ఎక్కువయ్యాయని అన్నారు సీఎం జగన్. రాబోయే రోజుల్లో చంద్రబాబు, దత్తపుత్రుడు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 తో కలసి ఇలాంటి మోసాలు ఎక్కువగా చేస్తారని చెప్పారు. ఆ అబద్ధాలు నమ్మొద్దని, మోసాలకు పడిపోవద్దని సూచించారు. తానెప్పుడూ ఎవరి మద్దతు కోరలేదని, ఎవర్నీ దేహీ అనలేదని, తాను కేవలం ప్రజల్నే నమ్ముకున్నానని చెప్పారు. పుట్టపర్తిలో రైతు భరోసా నిధులు విడుదల చేశారు సీఎం జగన్. చంద్రబాబు పేరు చెబితే స్కీమ్ లు కాదని, స్కామ్ లే గుర్తొస్తాయని చెప్పారు సీఎం జగన్. రాష్ట్రాన్ని దోచుకోడానికే చంద్రబాబుకి అధికారం కావాలన్నారు. బాబు హయాంలో ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్కిల్ డెవలప్ మెంట్ ఇలా అన్నీ స్కాములేనని చెప్పారు. మన ప్రభుత్వంలో ఇప్పటికే రూ. 2.42 లక్షల కోట్లు అక్క చెల్లెమ్మలకు అందించామన్నారు. అప్పటికి ఇప్పటికి తేడా ఏముందని ప్రశ్నించారు. అదే రాష్ట్రం, అదే సంపద, కానీ ప్రజలకు మేలు జరి గిందని. చంద్రబాబు హయాంలో ఈ డబ్బంతా ఎవరి జేజుల్లోకి వెళ్లిందని ప్రశ్నించారు జగన్. చంద్రబాబు హయాంలో మన పిల్లల చదువులు, బడులు ఎందుకు మారలేదన్నారు జగన్. నాడు-నేడుతో ఇప్పుడు పాఠశాలల రూపురేఖలు మార్చుకున్నామన్నారు. ఇంగ్లిష్ మీడియం చదువులు వచ్చాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించామని, ఇంటి వద్దకే వైద్య సేవలు అందేలా ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్ కార్యక్రమాలు తీసుకొచ్చామని చెప్పారు. దిశ యాప్ తో మహిళలకు భద్రత లభించిందన్నారు. మహిళా పోలీస్ లు గ్రామాల్లోనే అందుబాటులో ఉంటున్నారని చెప్పారు జగన్. చంద్రబాబు హయాంలో వరుసగా ఐదేళ్లు కరువేనని చెప్పారు జగన్, దేవుడి దయతో నాలుగేళ్లు కరువు లేదని, రైతుకి ప్రతి దశలోనూ సాయం చేస్తున్నామని వివరించారు. ఒక్కో రైతుకి రూ. 4,000 చొప్పున 53.53 లక్షల మందికి రూ. 2,204.77 కోట్ల రైతు భరోసా సాయం విడుదల చేశారు జగన్.

### విజయవాడ బస్సు యాక్సిడెంట్ పై నివేదిక..

## మానవ తప్పిదమే ప్రధాన కారణం



విజయవాడ:విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండులో దుర్ఘటనతో అందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ బస్సు యాక్సిడెంట్ పై నివేదిక సిద్ధమైంది. నివేదికపై అధికారులతో ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమల రావు చర్చిస్తున్నారు. మానవ తప్పిదమే ప్రధాన కారణంగా అధికారులు గుర్తించారు. గేర్ మార్చడంలో డ్రైవర్ తప్పిదంగా టెక్నికల్ టీం గుర్తించింది. నివేదికపై అధికారులతో చర్చించిన అనంతరం ఏపీఎస్ ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోనుంది.అయితే, వోల్వో బస్సు డ్రైవింగ్ పై ఎస్టీవీకి డ్రైవర్లు క్లారిటీ ఇచ్చారు. గుంటూరు నాన్ స్టాప్ వోల్వో బస్సు డ్రైవర్ మాట్లాడుతూ.. నేను బెంగళూరు వెళ్ళి శిక్షణ పొంది వచ్చాను అని తెలిపారు. ఇది అంతా ఆటోమేటెడ్ వోల్వో బండి.. గేర్లు, బ్రేకులు లాంటి ఇబ్బందులు తక్కువ.. ఒక్క సారి ఆగితే ఏనుగు లాగినా కదలదు.. సోమవారం ప్రమాదం ఎలా జరిగిందో అర్థం కాలేదు.. డ్రైవర్లకు ఒత్తిడులు ఉంటాయి.. బస్సు ఎక్కిన తరువాత గమ్యం చేరే వరకూ జాగ్రత్తలు చాలా అవసరం అని ఆయన పేర్కొన్నారు. బస్సు ఏది ఇచ్చినా డ్యూటీ ఎక్కాల్సిందే.. డ్యూటీ ఎక్కాక బస్సు కండిషన్ చూసుకోవాలి.. కండిషన్ బాగోకపోతే డిపోలోకి వెళ్ళి బాగు చేయించుకోవాలి అని గుంటూరుకు చెందిన వోల్వో బస్సు డ్రైవర్ పేర్కొన్నారు. ఈ బస్సుకి డ్రైవ్, స్టాప్, రివర్స్ బటన్లు ఉంటాయి.. గేర్లు ఆటోమేటెడ్ అని తెలిపారు.

## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ: పంట వ్యర్థాల దహనాన్ని వెంటనే ఆపాలంటూ పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పంట వ్యర్థాల దహనాన్ని తక్షణవే నిలిపివేయించడంపై పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బుధవారం సమావేశం నిర్వహించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. పంట వ్యర్థాల దహనాన్ని వెంటనే ఆపాలని, కొన్నిసార్లు బలవంతపు చర్యల ద్వారా, మరికొన్నిసార్లు ప్రోత్సాహకాల ద్వారా వీటికి అడ్డుకట్ట వేయాలని సూచించింది. మంగళవారం నుంచే పంట వ్యర్థాల దహనాన్ని ఆపే పనిని ప్రారంభించాలని సుప్రీంకోర్ట్ సూచించింది.

### డిసెంబర్‌లో భారత్ జోడో యాత్ర 2.0కు

## కాంగ్రెస్ సన్నాహాలు



న్యూఢిల్లీ : భారత్ జోడో యాత్ర మలి విడత యాత్రకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేపట్టింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా డిసెంబర్-ఫిబ్రవరిలోగా భారత్ జోడో యాత్ర 2.0ను ప్రారంభించేందుకు ఆ పార్టీ కసరత్తు సాగిస్తోంది. రాహుల్ గాంధీ సారథ్యంలో సాగే మలి విడత యాత్రలో భాగస్వాములయ్యే వారు కాలినడకన ఆపై వాహనాలనూ ఉపయోగించేలా హైబ్రిడ్ మోడ్‌లో సాగుతుందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.భారత్ జోడో యాత్ర తొలి దశ 2022 సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రారంభమై కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 2023 జనవరిలో ముగిసింది. ఈ యాత్ర 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాల మీదుగా 126 రోజుల పాటు కొనసాగింది. యాత్ర పొడవునా రాహుల్ గాంధీతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయి నేతలు, కార్యకర్తలు, ప్రజలతో మమేకమవుతూ ముందుకుసాగారు.బీజేపీ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఈ యాత్రను చేపట్టారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. భారత్ జోడో యాత్ర 2.0ను ప్రారంభించాలని పలువురు నేతలు సైతం రాహుల్ గాంధీకి విజ్ఞప్తులు చేస్తుండటంతో మరో విడత యాత్రకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

### బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌లను 50 శాతం నుంచి 65 శాతానికి పెంచాలి: బీహార్ సీఎం




పట్నా: బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే రిజర్వేషన్‌ల పరిమితిని 50 శాతం నుంచి 65 శాతానికి పెంచాలని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అన్నారు. మంగళవారం బీహార్ అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. అగ్రకుల పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 శాతంగా ఉందని, బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే రిజర్వేషన్‌ల పరిమితిని 50 శాతం నుంచి 65 శాతానికి పెంచితే మొత్తం రిజర్వేషన్‌ల శాతం 75 శాతానికి పెరుగుతుందని, మిగతా 25 శాతం ఓపెన్ కోటాగా ఉంటుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్‌ల పరిమితిని కచ్చితంగా 50 శాతం నుంచి 65 శాతానికి పెంచాలి. అగ్ర కులాల పేదలకు ఇప్పటికే 10 శాతం రిజర్వేషన్ ఉంది. దాంతో మొత్తం రిజర్వేషన్‌ల పరిమితి 65౦10౯75 శాతం అవుతుంది. మిగతా 25 శాతం ఓపెన్ కోటాగా ఉంది. గతంలో 40 శాతంగా ఓపెన్ కోటా రిజర్వేషన్ 25 శాతానికి తగ్గుతుంది. కాబట్టి బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే రిజర్వేషన్‌ల పరిమితిని 50 శాతం నుంచి 65 శాతానికి పెంచాలి. ఇది నా ప్రతిపాదన.' అని నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు.

## విజయవంతంగా ప్రళయ్ మిస్సైల్ పరీక్ష




బాలసోర్: సర్ఫేస్ టు సర్ఫేస్ స్వల్ప శ్రేణి బాలిస్టిక్ మిస్సైల్ ప్రళయ్‌ను ఇవాళ పరీక్షించారు. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలామ్ దీవి నుంచి దీన్ని టెస్ట్ చేశారు. డీఆర్డీవో ఈ క్షిపణిని డెవలప్ చేసింది. పాక్, చైనాతో సరిహద్దులను పటిష్టపరిచే ఉద్దేశంతో ఈ మిస్సైల్‌ను అభివృద్ధి చేశారు. ఇవాళ ఉదయం 9.50 నిమిషాలకు ప్రళయ్‌ను పరీక్షించారు. అన్ని మిషన్ లక్ష్యాలను అందుకున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. 350 నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ప్రళయ్ చేరగలదు. దీని పేలోడ్ కెపాసిటీ 500 నుంచి 1000 కిలోలు ఉంటుంది. ఘన ఇంధనంకు చెందిన ఈ మిస్సైల్‌ను పృథ్వీ డిఫెన్స్ వెహికల్ ఆధారంగా ప్రయోగిస్తారు. నియంత్రణ రేఖ, వాస్తవాదీన రేఖ వద్ద ప్రళయ్ మిస్సైల్‌ను మోహరించనున్నారు. చైనాకు చెందిన డాంగ్ ఫెంగ్ 12, రష్యాకు చెందిన ఇస్కాండర్‌తో దీన్ని పోల్చుతున్నారు.

## తెలంగాణా ఎన్నికలు.. బోర్డర్ పటిష్టం




అమరావతి, : తెలంగాణా ఎన్నికల నేపథ్యంలో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలపై పోలీసుశాఖ దృష్టి సారించింది. తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీకి డిసెంబర్‌లో జరిగే ఎన్నికల సందర్భంగా ఇప్పటికే ఆ రాష్ట్రంలో అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో మరింత అప్రమత్తమైన రెండు తెలుగు రాష్ట్రాల పోలీసుశాఖలు బోర్డర్ జిల్లాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు, భద్రతపరమైన చర్యలపై ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది.దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలతోపాటు తెలంగాణాలో ఎన్నికల నగారా మోగిన మీదట నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల సంఘం వివిధ శాఖలతోపాటు ప్రధానంగా పోలీసుశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియ ఎప్పుడైతే మొదలైందో మరింత దృష్టి సారించిన పోలీసు యంత్రాంగం రెండు రాష్ట్రాలకు సంబంధించి వివిధ శాఖల అంత:రాష్ట్ర సమన్వయ సమీక్షా సమావేశాలకు ఉప క్రమించింది.ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు సరిహద్దు రాష్ట్రాలు సహకరించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ముఖ్యంగా డబ్బు, మద్యం అక్రమ రవాణా నియంత్రించేందుకు చెక్‌పోస్టులను కట్టుదిట్టం చేయడంతోపాటు కొత్త చెక్ పోస్టుల ఏర్పాటు చేయాలని సరి హద్దు రాష్ట్రాలను ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఇటీవల ఢిల్లీ నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాలు వాటి సరిహద్దు రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలు, సీఈఓలు ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

SNEHA MACS | స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ | SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## ప్రతి విద్యార్థి పట్టుదల ఆత్మవిశ్వాసం క్రమశిక్షణను పెంపొందించుకోవాలి



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల:విద్యార్థులందరూ గొప్ప స్థాయికి చేరాలంటే పట్టుదల ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ ఎంతో అవసరమని హోలీ రోజ రి ప్రిన్సిపల్ , ఫాదర్ ,సగిలి, జైపాల్ అన్నారు. మంగళవారం ఆయన విద్యార్థుల క్రీడా స్ఫూర్తి పై మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో అవసరమని, విద్యార్థులు సృజనాత్మక శక్తి పెంపొందించాలంటే వ్యాయామం తప్పనిసరిని, ఆయన అన్నారు. ఇటీవల రెండవ తేదీన జరిగిన జిల్లా స్థాయి స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14 వాలీబాల్ క్రీడలో హోలీ రోజరీ పాఠశాల విద్యార్థి అయిన గడికోట,అభిషేక్ అండర్ 14 నందు తమ సత్తా చూపించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని విజయాలు సొంతం చేసుకొని తల్లిదండ్రులకు మరియు చదివిన పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.అనంతరం ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వై .గోవర్ధన్ పాల్గొన్నారు....

## దారపనేనికి సన్నిహిత మిత్రుల పరామర్శ



కనిగిరి : ప్రజాపాలన ప్రతినిధి :కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు మంగళవారము సన్నిహిత మిత్రులు సన్ రైజ్ ఇన్ ఫ్రా డెవలపర్స్ జాగర్లమూడి సురేష్, ఏనుగంటి గౌతం, పామూరు మండలం కంబాలదిన్నె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోళ్ళ కేశవులు నాయుడు, కొల్లూరి కృష్ణమూర్తి, హైటెక్ వాటర్ ఎండి హైటెక్ శ్రీనివాసరావు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అలసత్వం వహించకుండా ఆరోగ్యవంతులుగా ఉండాలని, డాక్టర్ల సలహా మేరకు ఆహార నియమాలు పాటించాలని సన్నిహిత మిత్రులు దారపనేని కి విన్నవించారు.

## నియోనాటల్ 108 సేవలను వినియోగించుకోవాలి



టెక్కలి ప్రజాపాలన ప్రతినిధి : మండలం కె కొత్తూరు పీహెచ్సీ లో నేడు టెక్కలి నియోనాటల్ 108 సిబ్బంది అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సి హెచ్ ఒ మేడమ్ నియోనేటల్ 108 లో ఉన్న వివిధ పరికరాలను పరిశీలించి, వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ టెక్కలి మండల పరిధిలో ఉన్న ప్రజలంతా 108 సేవలు సద్వినియోగం చేసుకునేలా తెలియజేయాలని ఏ యన్ యమ్ ,ఆశ వర్కర్లు కు తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో నియోనాటల్ 108 సిబ్బంది ఈ యం.టి పి.సింహాచలం, పైలట్ జె ఆదినారాయణ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు




పాకాల:ప్రజాపాలన ప్రతినిధి :ఈనెల 9వ తారీఖున గురువారం ఉదయం 8.30 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందుగల దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద చంద్రగిరి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలను పాకాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా 52 కిలోల కేక్ కటింగ్ చేసి మరియు అల్పాహారం ఏర్పాట్లను నిర్వహించనున్నారని పాకాల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొనుచున్నారని .కావున మండలంలోని అందరూ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా పాకాల వైయస్సార్సీపి మండల అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు తెలియజేశారు.

# మళ్లీ కాంగ్రెస్ గూటికి వైఎస్ ఫ్యామిలీ



నెల్లూరు, నవంబర్ 7, ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా ఆ కోవకి చెందిన నేతగానే పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. స్వతహాగానే మొండి వైఖరి గల జగన్ మోహన్ రెడ్డి కాలేజీ రోజుల నుండే ఆ వైఖరితో చాలా చిక్కులు తెచ్చుకున్నారు. తెచ్చిపెట్టారు. అయితే తండ్రి రాజశేఖర రెడ్డి రాజకీయాలలో ఉండడంతో వాటన్నిటినీ సర్దుబాటు చేసుకుంటూ వచ్చారు. ఆ తర్వాత అదే తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్ అక్రమార్జనకు ఒడిగట్టారు. ఫలితం ఏంటో అందరికీ తెలిసిందే. మొండి వైఖరి, అక్రమార్జన ఇవన్నీ వ్యాపారాలలో ఎలా ఉన్నా రాజకీయాలలో జగన్ వైఖరి ఎలా ఉంటుందన్నది అప్పట్లో పెద్దగా ఎవరికీ తెలియదు. వైఎస్ హయంలోనే కడప ఎంపీ సీటు విషయంలో తన బాబాయ్ వివేకానంద రెడ్డి మీద చేయి చేసుకున్నారనే ప్రచారం ఉంది. బాబాయ్ వివేకా హత్యకేసులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సీబీఐ తేల్చగా.. సొంత కుటుంబం ఆయనకు దూరమయ్యింది. ఎన్నికలకు ముందు జగన్ జైలు పాలైతే జగన్ కు అండగా నిలవడం బాధ్యతగా భావించిన ఆయన సోదరి షర్మిల ఊరూరా ప్రచారం చేశారు. అప్పటి వరకూ రాజకీయాలు పరిచయం లేని షర్మిల అన్న కోసం.. అన్న వదిలిన బాణాన్ని అంటూ తన స్థాయికి మించి కష్టపడ్డారు. తల్లి విజయమ్మ కూడా అంతే. భర్త మరణానంతరం అన్నీ కుమారుడే అనుకున్న ఆ తల్లి.. జగన్ ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశపడ్డారు. అందుకోసం ప్రత్యక్ష రాజకీయాలలోకి కూడా వచ్చి తండ్రి అనుచరులని కుమారుడికి దగ్గర చేశారు. ఆమె కూడా ఎన్నికలలో పోటీ చేశారు. అధికారం దక్కిన అనంతరం జగన్ మోహన్ రెడ్డికి ఒక్కొక్కరు దూరమయ్యారు. సొంత కుంటుంబంతో పాటు బాబాయ్ వివేకా కుటుంబం ఎందుకు దూరమయిందో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. అయితే, ఇప్పుడు వైఎస్ కుటుంబం కాంగ్రెస్ గూటికి చేరువవుతున్నది. షర్మిల ఇప్పటికే తెలంగాణలో పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ కు బేషరతు మద్దతు ప్రకటించారు. ఇక ఏపీ ఎన్నికల నాటికి ఏపీపీసీసీలో షర్మిల కీలకం కానున్నట్లు రాజకీయ వర్గాలు బలంగా భావిస్తున్నాయి. పరిశీలకులు కూడా అదే అంటున్నారు. జగన్, కాంగ్రెస్ మధ్య వైరం తెలిసిందే. వైఎస్ మరణం తర్వాత సోనియా గాంధీపై వైసీపీ నేతలు దారుణ వ్యాఖ్యలు చేశారు. ఇంకా మాట్లాడితే రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక సోనియా హస్తం ఉందని కూడా ఒకానొక సందర్భంలో ఆరోపణలు చేశారు. అలాంటి కాంగ్రెస్ గూటికే ఇప్పుడు వైఎస్ కుటుంబం మళ్ళీ చేరువవుతున్నది. వైఎస్ఆర్ మరణించే వరకూ అసలు సిసలైన కాంగ్రెస్ నాయకుడు కనుక ఆయన కుటుంబానికి ఆ పార్టీకి దగ్గరయ్యే నైతిక హక్కు ఉంటుంది. కానీ, జగన్ మోహన్ రెడ్డికే ఇప్పుడు అసలైన పరీక్ష ఎదురుకానుంది. వైఎస్ కుటుంబం కాంగ్రెస్ లో చేరి కీలకమైతే జగన్ కూడా సొంత కుటుంబానికే ప్రత్యర్థి కానున్నారు.

## చిత్తూరు జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించండి



పాకాల:ప్రజాపాలన ప్రతినిధి :చిత్తూరు జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలని, అదేవిధంగా చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, మొద్దు నిద్ర వీడాలని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో 65 మండలాల్లో తీవ్రమైనటువంటి కరువు పరిస్థితి నెలకొని ఉంటే, రైతులు దుర్భిక్షమైనటువంటి పరిస్థితుల్లో, అప్పులు పాలైపోయి ఉంటే, కనీసం రైతుల్ని పరామర్శించి వాళ్ళ యొక్క కష్టసుఖాలు తెలుసుకునేటువంటి నాయకుడు అధికార పార్టీలో కరువయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకపక్క వేరుశనగ పంట, మామిడి పంట ,టమేటా పంట, వరి మరియు ఇతర ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు, నష్టపోయి ఆర్థికంగా ఇబ్బందుల్లో... ఉంటే కనీసం వీళ్ళ గురించి పట్టించుకున్న నాధుడు లేకపోవడం దురదృష్టకరమని, ఇన్పుట్ సబ్సిడీ గురించి ప్రస్తావించే నాధుడే లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ఒకపక్క తీవ్రమైనటువంటి కరువు పరిస్థితుల వలన జిల్లా నుండి పొట్టచేత పట్టుకొని ఇతర రాష్ట్రాలకు , దుబాయ్ మరియు కువైట్ లాంటి దేశానికి వలస వెళ్తుంటే కనీసం వీటి గురించి పట్టించుకునే నాధుడు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.చిత్తూరు జిల్లాలో నెలకొని ఉన్న కరువు గురించి, రాష్ట్రంలో నెలకొన్నటువంటి దుర్భిక్షమైన పరిస్థితుల గురించి ,కేంద్రం దృష్టికి తీసుకెళ్లేటువంటి సత్తా ఉన్నటువంటి ఎంపీలు లేకపోవడం విచారకరం అని అన్నారు. మరో పక్కన తీవ్రమైనటువంటి విద్యుత్ కోతలతో పరిశ్రమలు చిన్న, సన్నకారు పరిశ్రమలు ,మూతపడి అప్పుల పాలైనరని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణం చిత్తూరు జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలని !జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి జైపాల్ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తిరుపతి రాష్ట్రంలో ముందుంది: టీటీడి చైర్మెన్ భూమన



తిరుపతి :ప్రజాపాలన ప్రతినిధి :అభివృద్ధి విషయంలో రాష్ట్రంలో తిరుపతి ముందుకు వెలుతున్నదని టీటీడి చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్మించిన రెండు రహదారులను మంగళవారం టిటిడి చైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కమిషనర్ హరిత ఐఏఎస్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా తిరుపతి రాష్ట్రంలో చర్చనీయంగా ఉందని, రహదారుల అభివృద్ధితో ప్రజాభివృద్ధి జరుగుతున్నదని అందులో భాగంగా నేడు ప్రారంభించిన అనంతాళ్వార్ మార్గానికి వారి వంశస్తులైన రంగాచారి, వారి అన్నదమ్ముల అమృత హస్తాలతో ప్రారంభించడం తమ అదృష్టం అన్నారు. మరో మార్గం తిరుమల వెంకటేశ్వర స్వామికి మాన్యాలు, దానాలు ఇచ్చిన పల్లవుల మహారాణి పరాంతక దేవి పేరు మీదగా నామకరణం చేయడం జరిగిందన్నారు. మహిళలు కూడా ఎంతో ప్రాముఖ్యత ఇచ్చే విధంగా రాణి పరాంతకదేవి, సామవాయి, ఆండాల్ గోదాదేవి పేర్లను నూతన రహదారులకు పెట్టడం జరిగిందని, అదేవిధంగా స్వామి వారికి సేవ చేసిన మహనీయులైనటువంటి తిరుమల నంబి, జగద్గురు రామానుజాచార్యులు, అనంతాళ్వార్, నమ్మాళ్వార్, కులశేఖర ఆల్వార్ మహనీయుల పేర్లు మీదుగా రహదారులకు నామకరణం చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని భూమన పేర్కొన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ 264 లక్షలతో అంకురా హాస్పిటల్ ప్రక్క నుండి సిపిఆర్ అపార్ట్మెంట్ వరకు నిర్మించిన రహదారికి అనంతాళ్వారు మార్గంగా, అదేవిధంగా రేణిగుంట హిరో హొండా షోరూమ్ నుండి పద్మావతి పురం జడ్పీ హైస్కూల్ వరకు 831 లక్షలతో నిర్మించిన రహదారికి రాణి పరాంతకదేవి మార్గముగా నామకరణం చేయడం జరిగిందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి నగరపాలక సంస్థ నిరంతర కృషి చేస్తున్నదని, రాబోయే కాలంలో తిరుపతి అభివృద్ధికి కావలసినటువంటి పనులు చేపట్టెందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే ప్రారంభించిన మాస్టర్ ప్లాన్ రోడ్ల వలన తిరుపతి నగరంలో చాలావరకు ట్రాఫిక్ తగ్గడమే కాకుండా సులువుగా ప్రయానించేలా ప్రజలకు సౌకర్యం సౌకర్యవంతంగా రహదారులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు తమ్ముడు గణేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు ఉమా అజయ్, నరసింహాచారి, శేఖర్ రెడ్డి, ఆధం రాధాకృష్ణ రెడ్డి, నరేంద్రనాథ్, నారాయణ, తిరుపతి మునిరామి రెడ్డి, శ్రావణి, తిరుత్తణి శైలజ, దూది కుమారి, రేవతి, సంధ్య, పొన్నాల చంద్ర, బోకం అనీల్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు వెంకట రెడ్డి, ఇమామ్ సాహేబ్, రుద్రరాజు శ్రీదేవి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈలు మహేష్, సంజీవ్ కుమార్, వైసిపి నాయకులు పాలగిరి ప్రతాప్ రెడ్డి, దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, అజయ్ కుమార్, వెంకటముని రెడ్డి, దేవదానం, గోఫినాథ్ రెడ్డి, మునిరామి రెడ్డి, తలారీ రాజేంద్ర, దినేష్ రాయల్, జక్కా శరత్, శ్యామల, గీతా, కాంట్రాక్టర్లు రమేష్ నాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఈ.ఎఫ్.జిల్లా అధ్యక్షులుగా శీలం రామారావు ,జనరల్ సెక్రెటరీగా వై.మల్లేశ్వరరావు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : అంతిమ దశకు చేరుకున్నా వర్గీకరణ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించాలని - రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ కోరారు.నేడు తిరువూరు నియోజకవర్గం లో మాదిగ విశ్వరూప మహాసభ ను విజయవంతం చేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వరూప మహా సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఎం.ఈ.ఎఫ్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకుని జిల్లా అధ్యక్షులు గా శీలం రామారావు ,జనరల్ సెక్రెటరీ గాలి వై.మల్లేశ్వ రరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్.జాతీయ ఫైనాన్స్ కార్యదర్శి డా . డి.సుబ్బారావు, ఎం.ఈ.ఎఫ్.జాతీయ నాయకులు కుక్కల సురేష్, ఎపి.ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డి.విక్టర్ బాబు మాదిగ,కృష్ణ జిల్లా ఎం.ఈ.ఎఫ్ ప్రధాన కార్యదర్శి టి.యువరాజ్ మాదిగ,ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెస్పీ ఇంఛార్జి కూచిపూడి సత్యం మాదిగ మరియు ఇతర జాతీయ,రాష్ట్ర, ఉమ్మడి జిల్లాల మాదిగ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుపైన చెత్త వేసినందుకు 12 వేల జరిమానా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..: కమిషనర్ స్వప్నిల్ దినకర్




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మంగళవారం ఉదయం సర్కిల్ -3, 8 వ డివిజన్ తనిఖీ చేశారు. రోడ్డుపైన చెత్త వేసినందుకు సదరన్ స్పైస్ హొటల్కు 12 వేలరూపాయల జరిమానా విధించారు. నగర పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ పరిశీలన చేసి అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. వీధి వ్యాపారస్తులు రోడ్లను అపరిశుభ్రం చేస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. సానిటరీ సెక్రెటరీల, పారిశుద్ధ కార్మికుల హాజరు, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా వారు ఏ సమయానికి వచ్చారో చూశారు. సమయపాలనలో కానీ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలిస్తుండగా అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-3 ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ సూపర్వైజర్, సానిటరీ సెక్రెటరీ, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

## ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలు



తిరుపతి: ప్రజాపాలన ప్రతినిధి : ప్రతి పేదవానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందాలనే లక్ష్యంతో జగనన్న వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చారని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మేయర్ పాల్గొన్నారు. వైద్యానికి వచ్చిన పేషెంట్లకు హెల్త్ చెకప్ చేశారు. ప్రజలకు సురక్ష కిట్లను పంపిణీ చేశారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా వైయస్సార్ రైతు భరోసా: సర్పంచ్ బుజ్జి బ్రదర్స్



కనిగిరి :ప్రజాపాలన ప్రతినిధి : కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామపంచాయతీ లో ఐదో ఏడాది రెండో విడత వైయస్సార్ రైతు భరోసా కార్యక్రమాన్ని టెలికాస్ట్ ద్వారా రైతులతో కలిసి సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ వీక్షించారు. ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాలకు జమ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి అని, అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని బుజ్జి బ్రదర్స్ పేర్కొన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని బుజ్జి బ్రదర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక



చీరాల, నవంబర్ 07, ప్రజా పాలన : పేరాల సర్వమిత్ర వ్యా యామశాల ఆవరణలో, రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల లో పాల్గొనేందుకు, ఉమ్మడి ప్రకాశం జిల్లా తరుపు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక, అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. రిటైర్డ్ డి.ఎస్.డి.వో. జి. ఎస్. ప్రసాద్ పర్యవేక్షణలో, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా సెక్రటరీ డాక్టర్ జి.వి.పున్నారావు ఆధ్వ ర్యంలో, రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక జరి గింది. విశేష ప్రతిభ కనబరిచి, 81 కిలోల విభాగంలో డి.ప్రేమ్ సాగర్, 89 కిలోల విభాగంలో టి.రవితేజ, 96 కేజీల విభాగం లో టీ.వీ. వంశీ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, అసోసియేషన్ జిల్లా సెక్రటరీ డాక్టర్ పున్నారావు తెలిపారు. ఈనెల 17,18,19వ తేదీలలో, శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల లో పాల్గొంటారని, టీమ్ మేనేజ ర్ గా డి.ప్రవీణ్ కుమార్ వ్యవ హ రిస్తారని వెల్లడించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి,ఉమ్మడి ప్రకాశం జిల్లా కు పేరు ప్రతిష్టలు తేవాలని, ఆ కాంక్షను వ్యక్తం చేస్తూ, ఎంపికై న వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ను అభినందించారు. కార్యక్ర మంలో రిటైర్డ్ డిఎస్డిఓ జిఎస్ ప్రసాద్, అసోసియేషన్ జిల్లా సెక్రటరీ డాక్టర్ పున్నారావు, టీ మేనేజర్ డి.ప్రవీణ్ కుమార్, పె ద్దసంఖ్యలో ఉమ్మడి ప్రకాశం జి ల్లావ్యాప్తంగా, సెలెక్షన్స్ లో పా ల్గొనేందుకు హాజరైన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొన్నా రు.

# వై ఏపీ నీడ్స్ జగన్ కు అంతా రెడీ

విజయవాడ, నవంబర్ 7, :ప్రజాపాలన ప్రతినిధి : జగనన్న ఆరోగ్య సురక్ష, వై ఏపీ నీడ్స్ జగన్ రెండు ముఖ్యమైన కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది 10,032 గ్రామ సచివాలయాల్లో దాదాపు 98శాతం వార్డు సచివాలయాల్లో 77శాతం శిబిరాల నిర్వహణ పూర్తయ్యింది. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు చేయూత నివ్వడం చాలా ముఖ్యం. జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహించిన శిబిరాలు సాధారణ వైద్య శిబిరాలు కావు. శిబిరాలు నిర్వహణ పూర్తయ్యాక అసలు పని మొదలవుతుంది. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు పూర్తిస్థాయిలో చేయూత నివ్వడం అన్నది అత్యంత ముఖ్యమైనది. కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నయం అయ్యేంతవరకూ మనం చేదోడుగా నిలుస్తాం.మొదటగా ప్రతి ఇంటికీ వెళ్లి.. జల్లెడపడుతూ, అందరికీ పరీక్షలు నిర్వహించాం. ఆ పేషెంట్లను శిబిరానికి తీసుకురావడం, పరీక్షలు నిర్వహించడం, అక్కడ మందులు ఇవ్వడం జరుగుతోంది. అర్బన్ ఏరియాల్లో 91 శాతం, రూరల్ ఏరియాల్లో 94శాతం స్క్రీనింగ్ పూర్తయ్యింది. 1.44 కోట్ల కుటుంబాల్లోని వారికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తిచేశారు. 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు.జనవరి 1 నుంచి క్రమం తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారు. ప్రతి నెలా మండలంలో నాలుగు క్యాంపులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక. ఆరోగ్య శ్రీ కింద నమోదుకాని రోగాలు ఏవైనా కనిపించినా.. ప్రత్యేక కేసుల కింద పరిగణించి వారికి ఉచితంగా ఆరోగ్య శ్రీ కింద చికిత్సలు అందిస్తాం. ఈ పేషెంట్లను గుర్తించి, వారికి చికిత్సలు అందించే బాధ్యతను మనవే తీసుకోవాలి. పేషెంట్లు నిర్ణీత కాలానికి ఆస్పత్రులకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత విలేజ్ క్లినిక్స్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు ఉంది. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల కింద గుర్తించిన పేషెంట్లకు నాణ్యమైన సేవలు అందించడం అన్నది అత్యంత ముఖ్యమైన విషయం. 8.7 లక్షల మందికి కంటి పరీక్షలు చేయించుకున్నారు. 5.22 లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వాలని డాక్టర్లు చెప్పారు. వీరికి వెంటనే కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలి. అలాగే 73 వేలమందికిపైగా కంటి సర్జరీలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వీరికి కూడా వెంటనే సర్జరీలు చేయించేలా చూడాలి. డిసెంబర్ నెలాఖరు నాటికి ఈ కార్యక్రమాలన్నీ కూడా పూర్తికావాలి.ఒక మూడోది ఇప్పటికే తీవ్ర రోగాలతో బాధపడుతున్న వారికి తగిన రీతిలో చేయూత నందించాలి. ఈ మందులు ఖరీదైనవి కాబట్టి, వాళ్లు మందులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారు. అలాంటి వారికి కూడా మందులు అందించాలి. మందులు ఎంత ఖరీదైనా సరే, పేషెంట్లకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ మేరకు అధికారులందరికీ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. గ్రామ వార్డు సచివాలయం, విలేజ్ క్లినిక్ ఆధారంగా మ్యాపింగ్ చేసి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో అనుసంధానం చేయాలి.రాబోయే రోజుల్లో ఆరోగ్య సేవలు మరింత విస్తరించనున్నాయి. 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ప్రతి జిల్లాలోకూడా అత్యాధునిక సేవలు అందించే బోధనాసుపత్రి అందుబాటులో ఉంటుంది. ఉన్న మెడికల్ కాలేజీలను కూడా పునరుద్ధరిస్తున్నాం. రిక్రూట్‌మెంట్ పాలసీమీద కలెక్టర్లు పూర్తిగా అవగాహన పెంచుకోవాలి. ఎక్కడైనా స్పెషలిస్టులు, డాక్టర్లు, ఇతర సిబ్బంది కొరత లేకుండా సంబంధిత జిల్లాల కలెక్టర్లు చూసుకోవాలి. ఇప్పటికే 53 వేలమందిని ఆరోగ్య రంగంలో ఖాళీలను మనం భర్తీచేశాం. ఎక్కడ ఖాళీలు ఉన్నా, వెంటనే భర్తీచేసేలా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి. ఆరోగ్య రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నాం కాబట్టే, మెడికల్ రిక్రూట్ బోర్డును సృష్టించడం జరిగింది. ప్రివెంటివ్ కేర్‌లో జగనన్న సురక్ష, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్‌లు అత్యంత కీలకం అవుతున్నాయి. ఈ సమస్యలతో బాధపడుతున్నవారికి సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందుతుందా, వారికి మందులు అందుతున్నాయా అన్న విషయాన్ని విలేజ్ క్లినిక్ ద్వారా పరిశీలన చేయించాలి. లక్ష్యాలను సాధించడానికి దేశంలో ఏ రాష్ట్రంలోని కలెక్టర్లకు లేని యంత్రాంగం, మన రాష్ట్రంలో కలెక్టర్లకు ఉంది. విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, గ్రామ–వార్డు సచివాలయాల వ్యవస్థ ఉంది. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలాంటి వ్యవస్థలు లేవు. సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో అన్ని రాష్ట్రాలకన్నా ముందు ఉంచేందుకు ఇవి ఉపయోగపడతాయి. కలెక్టర్లకు మంచి అభిరుచి ఉంటే కచ్చితంగా లక్ష్యాలు సాధిస్తాం. జనవరి 1 నుంచి క్రమంత తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పెడతాం. ప్రతి వారం కూడా మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించాలి. నెలలో నాలుగు క్యాంపులు నిర్వహించాలి. ఐదు నెలల్లో మళ్లీ అదే గ్రామంలో క్యాంపు నిర్వహణ సమయం వస్తుంది. దీనివల్ల సంతృప్త స్థాయిలో సేవలు అందుతాయి. ఆరోగ్య పరంగా ఎవరికి ఏ అవసరం వచ్చినా వారి అవసరాలు తీర్చడం మన బాధ్యత. ఈ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచి గురించి అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉంది. గ్రామాల వారీగా ఎంత డీబీటీ ఇచ్చాం, ఎంతమంది ఎలా లబ్ధి జరిగింది అన్నదానిపై ప్రతి ఒక్కరికీ వివరాలు అందించాలి. గ్రామాల వారీగా ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారో చెప్పాలి. గ్రామాలవారీగా ఎంత మంచి జరిగిందో చెప్పాలి. ఏ పథకం ఎలా పొందాలో వారికి తెలియాలి. ఒకవేళ ఎవరికైనా ఏమైనా అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోవాలి. స్కూల్లో నాడు ? నేడు ద్వారా వచ్చిన మార్పులు చెప్పాలి. ఆర్బీకేల్లాంటి వ్యవస్థతోపాటు, వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు గురించి చెప్పాలి. పారదర్శకత ఏరకంగా పాటిస్తున్నామో చెప్పాలి" అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

# టెన్త్ టూ పీజీ సర్టిఫికెట్లు రెడీ...

## మాయగాళ్లను పట్టుకున్న ఏలూరు పోలీసులు

ఏలూరు, నవంబర్ 7, ప్రజాపాలన ప్రతినిధి : మార్కెట్లో పల్లీలు అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్లు అమ్మేస్తున్నారు ఓ ముఠా. కేజీ నుంచి పీజీ వరకు మీకు నచ్చిన కాలేజీలో మీరు చదివిన ట్లుగా మీకు సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో వీరు ఇచ్చిన ఫేక్ సర్టిఫికెట్లు చలామణిలో ఉన్నాయి. అయితే అలాంటి ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా ఆట కట్టించారు ఏలూరు పోలీసులు.. చింతలపూడి కేంద్రంగా జరుగుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఏలూరు కు చెందిన దినేష్ కంప్యూటర్ పరిజ్ఞానంలో ఎంతో అనుభవం ఉంది. చింతలపూడి కి చెందిన సోంబాబు తన పరిసర ప్రాంతాల్లోని విద్యార్థుల ను ఏలూరులోనీ కొన్ని కాలేజీలకు క్యాంపెయిన్లో బాగంగా కొత్తగా కాలేజీల్లో చేరాలనుకునే విద్యార్థుల ను జాయిన్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే దినేష్ కు సోంబాబుకు పరిచయం ఏర్పడింది. అయితే ఈ విద్యార్హత లేకుండా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందాలనే వారి వీక్నెస్ను వీరు క్యాష్ చేసుకున్నారు.ఈ క్రమంలోనే చెన్నైలో ప్రింటర్లు, లాప్టాప్, సర్టిఫికెట్ల తయారీకి కావలసిన పేపర్లు, హోలోగ్రామ్స్, రబ్బర్ స్టాంపులు సమకూర్చుకున్నారు. ఎవరికి ఏ కాలేజీలో చదివినట్లుగా కావాలో ఆ కాలేజీ పేరుతో లోగోలను సిద్ధం చేసి ఫేక్ సర్టిఫికెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఒక్కొక్క సర్టిఫికెట్ కు ఒక్కో రేటు ఫిక్స్ ఫిక్స్ చేసి అమ్మకాలు ప్రారంభించారు. విద్యార్హతను బట్టి రూ. 10 వేల నుండి రూ.1.50 లక్షల వరకు సర్టిఫికెట్‌లను అమ్ముతున్నారు. టెన్త్ క్లాస్ నుంచి పీజీ వరకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా వారి దగ్గర లభిస్తుంది.ఆర్థిక లావాదేవీలు ఆన్లైన్ ద్వారా తయారు చేస్తూ.. పోస్టు ద్వారా సర్టిఫికెట్లు కావాలనుకున్న వారికి పంపిస్తున్నారు. ఇటీవల ఏలూరుకు చెందిన ఓ కళాశాల పేరుతో వారు విక్రయించిన ఫేక్ సర్టిఫికెట్ వెలుగులోకి వచ్చింది. దాంతో ఆ కాలేజీ యాజమాన్యం నిందితులను పట్టుకునేందుకు తమకు సర్టిఫికెట్ కావాలంటూ చింతలపూడికి చెందిన సోంబాబును సంప్రదించారు. అయితే వారికి కావలసిన సర్టిఫికెట్ కోసం వారిని చింతలపూడికి రమ్మని సోంబాబు తెలిపాడు. చింతలపూడి వెళ్లిన కాలేజీ యాజమాన్యం సభ్యులు సోంబాబుతో ఫోన్లో మాట్లాడి అతడు ఎక్కడున్నాడనే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారాన్ని మొత్తం చింతలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సోంబాబుని అదుపులోకి తీసుకున్న పోలీసులకు విచారించారు. విచారణలో సోంబాబు దినేష్ పేరు బయట పెట్టడంతో పోలీసులు ఏలూరులో దినేష్ ఇంటిపై తనిఖీలు నిర్వహించి లాప్టాప్, ప్రింటర్, వివిధ కాలేజీల లోగోలుతో ఉన్న నకిలీ సర్టిఫికెట్లు, హోలోగ్రామ్స్ రబ్బర్ స్టాంపులు, రెండు పెన్ డ్రైవ్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరి సెల్ఫోన్లో డేటా ఆధారంగా నకిలీ సర్టిఫికెట్లు ఎవరెవరికి అమ్మారో వారి వివరాలు తీసుకుని వాటిని స్వాధీనం చేసుకుంటామని, అలాగే నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 50కి పైగా నకిలీ సర్టిఫికెట్ అమ్మినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు.

# పురందేశ్వరి తీరుపై ఫిర్యాదులు

తిరుపతి,నవంబర్ 7, :ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి తీరుపై సొంత పార్టీలోనే విమర్శలు వస్తున్నాయి. పురందేశ్వరి బీజేపీ కోసం కాకుండా టీడీపీని కాపాడటం కోసం పని చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ఆరోపించడంతో కలకలం రేగింది. మరోవైపు ఏపీ బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర నాయకత్వం ఆరా తీస్తున్నట్లు తెలిసింది.ఏపీ బీజేపీ చీఫ్‌గా పురంధేశ్వరి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ వైఎస్ జగన్ ప్రభుత్వంపై వరుసగా విమర్శలు చేయడం తప్ప పార్టీ కార్యక్రమాలపై పెద్దగా దృష్టి సారించట్లేదనే పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత జరిగిన పరిణామాలతో బీజేపీలో అంతర్గత విభేదాలు తలెత్తాయని తెలుస్తోంది. తమ అధ్యక్షురాలు పార్టీ బలోపేతానికి కాకుండా చంద్రబాబుకు పరోక్షంగా సహకరిస్తున్నారని కొంత మంది నేతలు గుర్రుగా ఉన్నారని సమాచారం. తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై సుప్రీంకోర్టు సీజేకు పురందేశ్వరి లేఖ రాయడంతో బీజేపీ నేతలు బాహాటంగా విమర్శలకు దిగుతున్నారు. దీంతో ఏపీ బీజేపీలో ఉన్న వర్గ విభేదాలు



ఒక్కసారిగా బయటపడినట్లైంది.అసలు పురందేశ్వరి బీజేపీ కోసం కాకుండా తన మరిది చంద్రబాబు కోసం, టీడీపీని కాపాడటం కోసం పని చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ఆరోపించారు. సొంత పార్టీలో కీలక నాయకుడు ఇలాంటి ఆరోపణలు చేయడం రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. స్వప్రయోజనాల కోసం పురందేశ్వరి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని సుబ్బారెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు కోసం పురందేశ్వరి ప్రయత్నిస్తున్నారని, పొత్తులో భాగంగా ఆమె ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్నారని సుబ్బారెడ్డి ఆరోపించారు. సుబ్బారెడ్డితో పాటు మరికొంతమంది నేతలు కూడా పురందేశ్వరి వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్నట్లు చెబుతున్నారు. అయితే తనకు వ్యతిరేకంగా ఎవరినీ మాట్లాడకుండా పురందేశ్వరి అడ్డుకుంటున్నారని సుబ్బారెడ్డి ఆరోపించారు. సుబ్బారెడ్డి ఆరోపణలతో బీజేపీలో వర్గ విభేదాలు బయటికి వచ్చినట్లైంది. మరోవైపు పురంధేశ్వరిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి విరుచుకుపడ్డారు. పురంధేశ్వరి ఆలోచన విధానాల్లో ఏదో తేడా ఉందన్నారు విజయసాయిరెడ్డి.ఆంధ్రప్రదేశ్ బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ కేంద్ర నాయకత్వం ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు సమాచారం. పురంధేశ్వరి కూడా కేంద్ర నాయకత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపుతున్నారట. దీంతో ఆమెపై కొందరు కావాలని చేస్తున్న దుష్ప్రచారంగా కొట్టిపారేస్తున్నారు పార్టీ సీనియర్ నేతలు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో ప్రభుత్వంలో జరుగుతున్న తప్పిదాలపైనే ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉందని కూడా పురంధేశ్వరిని సమర్థిస్తున్నారు. ఎంతైనా పార్టీలో విభేదాలు బయటపడటం ఏపీ బీజేపీకి కొత్త తలనొప్పిగా మారింది.

# ఉమ్మడి ప్లాన్ లో టీడీపీ, జనసేన

గుంటూరు, నవంబర్ 7, :ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేన పొత్తు అధికారికంగా ఖరారయింది. ఇప్పటికే ఒకసారి సమన్వయ కమిటీ భేటీ రాజమండ్రిలో జరిగింది. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరయ్యారు. ఆ సమావేశంలో జిల్లా స్థాయిలో రెండు పార్టీల నేతల సమన్వయ సమావేశం జరగాలని నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని రోజులుగా జిల్లాల స్థాయిలో రెండు పార్టీల నేతలు సమావేశమై పార్టీలు అనుసరించాల్సిన ఉమ్మడి పోరాటంపై చర్చించారు. అయితే తాజాగా మరోసారి రెండు పార్టీలు భేటీ అవుతున్నాయి. ఈ నెల 9వ తేదీన జనసేన, టీడీపీ సమన్వయ కమిటీ విజయవాడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం జరగనుంది. రెండు పార్టీల నుంచి ఆరుగురు సభ్యులు హాజరు కానున్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మ్యానిఫేస్టోపై చర్చించే అవకాశాలున్నాయని తెలిసింది. దీంతో పాటు ఉమ్మడి పోరాటం పై కూడా రెండు పార్టీల మధ్య జరుగుతున్న చర్చల్లో ప్రధాన అంశంగా మారనుంది. ఏఏ అంశాలపై పోరాటం చేయాలన్న దానిపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. చంద్రబాబు అరెస్ట సాక్షిగా తెలుగుదేశం, జనసేన ఒక్కటయ్యాయి. అధికారికంగా పొత్తు ప్రకటనతో రెండు పార్టీల క్యాడర్ లో జోష్ పెరిగింది. రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేసుకొనేందుకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎలా ముందుకెళ్లాలో కూడా నిర్ణయించుకున్నారు. ఈలోగా చంద్రబాబు కూడా బెయిల్ మీద బయటకొచ్చారు.స్కిల్ కేసులో నెక్ట్ ఏం జరుగుతుందన్నది పక్కన పెడితే ఇప్పుడైతే తెలుగుదేశం,జనసేన ఉమ్మడిగా జగన్ ప్రభుత్వంపై అటాక్ చేసేందుకు సిద్ధమయ్యాయి. చంద్రబాబు జైల్లో ఉండడంతో అన్నీ తానైన లోకేష్ కేపబిలిటీ ఏంటో కూడా రాజకీయ వర్గాలకు అర్ధమయింది. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో రాపో కూడా పెరిగింది. ఈ తరుణంలోనే ఇప్పుడు పవన్, లోకేష్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యారు. పొత్తు ప్రకటన తర్వాత ఇప్పటి వరకూ రాజకీయ అంశాలపై పవన్‌తో చంద్రబాబు నేరుగా సంప్రదించలేకపోయారు. చంద్రబాబు విడుదల సమయంలో పవన్.. నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్ వివాహానికి ఇటలీ వెళ్లారు. అక్కడ నుండి వచ్చిన తర్వాత తాజాగా ఆయన నివాసానికి వెళ్లిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ నాదెండ్ల మనోహర్ ఆయనను పరామర్శించారు. అలాగే నారా లోకేష్‌తో గంటలకు పైగా పవన్, మనోహర్‌లు సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే తదుపరి కార్యాచరణను అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చారు.ముందుగా ఇరు పార్టీల్లో ఉన్న అసంతృప్తులను తగ్గించి, పార్టీలను కలిసి పోరాడేలా, ప్రజలకు చేరువయ్యేలా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. అలాగే వైసీపీ ప్రభుత్వ పాలన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఉమ్మడి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. రానున్న మూడు వారాలలో ఇరు పార్టీలలో సమస్యలను పరిష్కరించుకొని అసలు సిసలైన యుద్ధం మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు ఇరు పార్టీల వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన, బహిరంగ సభలు, ప్రజలతో నేతల ముఖాముఖీ వంటి అంశాలపై ఇరు పార్టీలు సంయుక్తంగా ముందుకు సాగేలా కార్యాచరణకు రూపకల్పన చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. అలాగే నవంబర్ నెలాఖరున లేదా డిసెంబర్ మొదటి వారంలో పవన్, నారా లోకేష్‌లు సంయుక్తంగా సభను నిర్వహించాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సభ అనంతరం సాధ్యమైనంత త్వరగా ఉమ్మడి మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని చెబుతున్నారు. పవన్, లోకేష్ ల ఉమ్మడి సభ ఇప్పుడు రాజకీయ వర్గాలలో హాట్ టాపిక్ అవుతున్నది. పసుపు దళానికి జనసైనికులు తోడవడం.. ప్రతిష్ఠాత్మక నిర్మాణం ఉన్న టీడీపీకి ఛరిష్మా గల పవన్ కళ్యాణ్ జత కలవడం అంటే రెండు పార్టీలలో జోష్ పెంచే అంశమే అలాంటిది రెండు పార్టీలు కలిసి బహిరంగ సభ అంటే అది ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాగే ఆ సభ ప్రత్యర్థులకు ఏ స్థాయి హెచ్చరికలను జారీ చేయనుందో మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ సభ ద్వారానే ఎన్నికల శంఖారావం మోగించాలని తెలుగుదేశం, జనసేన వర్గాలు భావిస్తున్నాయి. ఈ సభ ద్వారానే ఇరు పార్టీల నేతలకు, క్యాడర్ కు అధికారం మనదే అనే సంకేతాలు బలంగా ఇవ్వాలని భావిస్తున్నాయి. ఇప్పటికే తెలుగు దేశం, జనసేన కలయికను జీర్ణించుకోలేకపోతున్న వైసీపీ శ్రేణులు ఈ సభ తర్వాత ఎలా స్పందించనున్నాయన్నది ఆసక్తిగా మారింది. ఈ సభ తర్వాత ఏపీ రాజకీయాలలో బిగ్ టర్న్ ఖాయమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 08, నవంబరు 2023

# కమ్యూనిస్టులది చెరో దారి

ఎట్టకేలకు ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఎదురు చూపులకు తెర పడి చెరో దారి చూసుకున్నాయి. సిపిఎం ముందే తేరుకొని విడిగానే పోటీ చేస్తామని అభ్యర్థుల పేర్లు కూడా ప్రకటించి గౌరవాన్ని కాపాడుకుంది. సిపిఐ గుడ్డిలో మెల్లలా ఒక స్థానం భిక్షనే మహాప్రసాదమనుకొని తృప్తి పడనుంది. నిజానికి అసెంబ్లీ ఎన్నికల వేళ ఇరు కమ్యూనిస్టు పార్టీల తీరు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రకే మచ్చతెచ్చేలా సాగుతోంది. ఇన్ని రోజులు భారాస, కాంగ్రెస్ ల వెనుకాల ఆశగా తిరిగిన ఉద్యమ పార్టీలు జనంలో ఉన్న గౌరవాన్ని పొగొట్టుకున్నాయి. కొంత కాలం కాంగ్రెస్ గడప దగ్గర వేచి చూస్తూ చర్చలు సాగుతున్నాయనే వార్తలు విడుదల చేశాయి. పొమ్మన లేక పొగబెట్టినట్లు వీరితో అర్థవంతమైన చర్చలు జరపకపోవడమే కాంగ్రెస్ ఆడిన అసలు డ్రామా. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్‌తో చేతులు కలిపినా ఆ పొత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పొడవక పోవడం విచిత్రం. ఈ విషయంలో కమ్యూనిస్టుల జాతీయ నాయకులు కూడా జోక్యం చేసుకోవడం లేదు. పొత్తు విషయాన్ని కేంద్ర కమిటీకి వదిలేస్తున్నామని సిపిఐ ప్రకటించింది. చివరకు కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని వారికి కేటాయించినట్లు వార్తలు వస్తున్నాయి. మరో విచిత్రమేమిటంటే ఒక్క సీటుతో కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుల ఓట్లు పొందేలా ఉన్నారు. కాంగ్రెస్‌పై ఆశలు వదులుకున్న సిపిఎం నేత పార్టీ పంథాను ఇలా ప్రకటించారు. రాష్ట్రంలో బిజెపి ఒక్క స్థానంలోనూ గెలవకుండా చూడడమే తమ ప్రధాన లక్ష్యం, అందుకోసం తాము పోటీ చేయని చోట బలమైన భాజపాయేతర పార్టీకి మద్దతునీయాలని పార్టీ నిర్ణయమని అన్నారు. అంటే తమను నిరాశపరిచిన పార్టీలకు అనివార్యంగా సహకరిస్తున్నట్లే అవుతుంది. రెండు కమ్యూనిస్టు పార్టీలను రాబోయే ఎన్నికల్లో కలుపుకొని పోతామన్న కాంగ్రెస్ పార్టీ, వారు కోరిన స్థానాలు ఈయక ఇరకాటంలో పెట్టింది. సిపిఎం తమకు వైరా, భద్రాచలం, మిర్యాలగూడ, పాలేరులో మూడు స్థానాలు ఈయమని కోరింది. దీనికి కాంగ్రెస్ మొదట వైరా, మిర్యాలగూడ ఇస్తామంది. ఆ తర్వాత వైరా ఇవ్వకుండా మిర్యాలగూడ, పాతబస్తీలో ఒక స్థానం తీసుకోండని మాట మార్చింది. ఈ లెక్కన చూస్తే పొత్తు పేరిట ఒక్క మిర్యాలగూడలో తమ అభ్యర్థిని నిలబెట్టి రాష్ట్రమంతా తమ కార్యకర్తలను కాంగ్రెస్ వెంట తిప్పడం వృథా అని సిపిఎం గ్రహించినట్లుంది. నిజానికి కాంగ్రెస్‌లో ఎవ్వరికీ కమ్యూనిస్టులకు తమ పార్టీ సీట్లు ఇవ్వాలనే ఉద్దేశం లేదు. కొందరైతే మనకు కమ్యూనిస్టుల అవసరం దేనికి అని తమ అభిప్రాయాన్ని బహిరంగంగానే ప్రకటించారు కూడా. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరికలు పెరగడంతో వారి లో వారికే కుమ్ములాటలు మొదలై పార్టీని వీడి కొందరు బయటికి వెళుతున్నారు. ఈ హడావుడిలో తమ వారికి కాపాడుకొనేందుకు చేసే పనిలో బిజీగా ఉన్న కాంగ్రెస్ ఎర్ర జెండా కొసను వదిలేస్తుందేమో అనిపించింది. ఒక్క స్థానంతో సిపిఐ తృప్తిపడితే మూడు రంగులకు ఎర్రజెండా తోడైనట్లు అనుకోవాలి. ఎన్నికల్లో ఎవరైనా జనంలో బలమున్న పార్టీ మద్దతే కోరుకుంటారు. అవసరమైతే ఇంటికెళ్లి కండువా కప్పి ఆహ్వానిస్తారు. నియోజక వర్గాల్లో ఫలితాలను ప్రభావితం చేయగల శక్తి లేదా ఓట్ల సంఖ్యను పెంచగల సత్తా ఉన్న వారికి డిమాండ్ ఉంటుంది. ఆ రెంటిలో దేనికి పనికి రాని వారిని ఎవ్వరూ చేరదీయరు. ఈ సూత్రం ప్రకారం కమ్యూనిస్టులు ఓట్ల క్షేత్రంలో తమ బలమెంతో అంచనా వేసుకోవచ్చు. సగౌరవంగా ఒకరి ఆహ్వానాన్ని పొందవలసిన తాహత్తులేని ఈ పార్టీలు పడిగాపులు పడేదుర్దశకు ఎందుకు వచ్చాయో ఆలోచించాలి. ధన, సామాజిక బలాలను నమ్ముకోని కమ్యూనిస్టు పార్టీలకు జన మద్దతే అసలైన బలం. లక్షలాది కార్మికులకు, శ్రామికులకు, అన్ని రంగాల కూలీలకు ప్రాతినిధ్యం వహించి ఎన్నో ఉద్యమాలు నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టులది. వారి హక్కులను కాపాడి ఉద్యోగ భద్రతకు, జీతాల పెంపుకి దోహదపడిన ఎర్రజెండాకు ఓట్ల సమయంలో ఆయా జన సమూహాలు మద్దతుగా నిలిచేవి. కార్మిక, రైతాంగ పోరాటాల ప్రాంతాల్లో జరిగిన ఏ ఎన్నికల్లో అయినా గెలుపు వీరి సొంతమయ్యేది. ఇప్పుడు ఎలాంటి ఉద్యమాలు చేపట్టకుండా కేవలం ఆ జెండాను పట్టుకొని నిలబడితే వెనుక వచ్చేవారు కరువయ్యారు. తెలంగాణ వచ్చాక అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో, ఫ్యాక్టరీలలో యూనియన్లు గులాబీ పార్టీ ఖాతాలోకి వెళ్లిపోయాయి. భారాస పాలన తొలినాళ్లలోనే నగర పారిశుద్ధ ఒప్పంద కార్మికుల సమ్మెలో బాహాటంగా పాల్గొన్న కొందరు నష్టపోయారు. వారిని ఆదుకోవడంలో కార్మిక నేతలు విఫలమయ్యారు. ప్రభుత్వం ఇవ్వాలనుకుంటే తానే ఇస్తుంది తప్ప ఇప్పించే శక్తి ఎవ్వరికీ లేదని ఉద్యోగులకు అర్థమైపోయింది. కాబట్టి రాష్ట్ర ఉపాధ్యాయుల, ఉద్యోగుల, కార్మికుల సంఖ్యాబలమంతా ప్రభుత్వ అనుబంధ సంఘాల వైపే మొగ్గింది. స్థానికత, తెలంగాణ సాధించిన పార్టీగా అన్ని వర్గాలకు ప్రభుత్వంపై నమ్మకమేర్పడి పోరాట పార్టీల ప్రభావం తెలంగాణలో తగ్గింది. దీటుగా ఈ పరిస్థితులను ఎదురొడ్డి తమ పట్టును కాపాడుకొనే పరిస్థితులు లేకపోవడమే కాకుండా తగిన వ్యూహాలతో కమ్యూనిస్టు పార్టీలు సమాయత్తం కాలేకపోయాయి. చరిత్రాత్మక ఆర్‌టిసి ఉద్యోగుల సమ్మెలోను వీరి పాత్ర నామమాత్రమే. కెసిఆర్‌తో కలిసి ఆర్‌టిసి ఉద్యోగులు పంక్తి భోజనాలు చేయడంతోనే అక్కడ కమ్యూనిస్టులకు దారి మూతపడింది. సింగరేణి బొగ్గు గనుల్లో దశాబ్దాల పాటు అన్ని రకాల కమ్యూనిస్టుల ప్రాభవం ఎదురు లేకుండా సాగింది. అలాంటి చరిత్ర గల ప్రాంతం కూడా నేడు భారాస అనుబంధ కార్మిక సంఘం వశమైంది. ఈ రకంగా కార్మికులపై పట్టుపోయే కొద్దీ వారి సభ్యత్వం తగ్గి పార్టీ ఆదాయానికి గండి పడుతుంది. దాని వల్ల పార్టీ కార్యకర్తల కదలికలు తగ్గి ఆయా ప్రాంతాల్లో మరింత బలహీనపడే పరిస్థితి ఏర్పడింది. ఇది సిపిఐ, సిపిఎం పార్టీలే కాకుండా అన్ని రకాల కమ్యూనిస్టు పార్టీలు ఎదుర్కొంటున్న పరిస్థితే. పార్టీల్లో చేరికలు కూడా బాగా తగ్గిపోయి కేవలం గత కీర్తిని చెప్పుకునే రోజులు వచ్చాయి. యాంత్రికీకరణ వల్ల మానవ వనరుల అవసరాలు రోజురోజుకు తగ్గుతున్న క్రమంలో ఉద్యోగసంఘాల ఉనికి ప్రశ్నార్థకంలో పడింది. ఉద్యోగికి యాజమాన్యాన్ని నిలదీయడం కన్నా ఉపాధిని కాపాడుకోవడమే ప్రధానమైపోయింది. కుటుంబ పోషణకు ప్రాధాన్యత పెరిగి ఉద్యమాల్లో పాల్గొనడం తగ్గిపోయింది. సిపిఐ ప్రాబల్యమున్న మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక లో భారాస కమ్యూనిస్టుల సహకారం కోరడంతో పార్టీల పొత్తు ముచ్చట తెరపైకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో స్థానాలపై ఆశతో రాష్ట్రంలో వివిధ వర్గాలు చేపట్టిన ఆందోళనలకు కూడా వ్యూహాత్మకంగా ఈ పార్టీలు మద్దతు ప్రకటించలేదు. అరసం సభల్లోనూ బిజెపి విధానాలను ఎండగట్టారు కానీ రాష్ట్ర పాలన విషయంలో నోరు విప్పలేదు. అంతేకాకుండా ఆ సభల్లో ప్రభుత్వంలో భాగస్వాములైన వ్యక్తులను వేదికపైకి రప్పించారు. ఇలా ఏదో బూర్జువా పార్టీ ఒకటో రెండో స్థానాలిస్తే బాగుండు అని దేబిరించే పరిస్థితి ఈ పార్టీలకు రావడం బాధాకరం. కమ్యూనిస్టులకు అసెంబ్లీలో కాలు పెట్టాలని అంతగా తహతహ ఉంటే తమ కాళ్లపై తాము నిలబడేలా పార్టీని పటిష్టం చేయాలి. ఎన్నికలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ ప్రజలతో ఏకమై కదలాలి. వ్యక్తిగతంగా, సామాజికంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను, భావజాలాన్ని అనుసరిస్తూ శ్రామిక రంగానికి భరోసా కలిగించాలి. ఎన్నికల దృష్టితో కాకుండా సైద్ధాంతిక పునాదిపై ఒక దీర్ఘకాలిక కార్యాచరణకు రచించాలి. అసెంబ్లీ సీట్ల కన్నా భావజాల వ్యాప్తి కమ్యూనిజాన్ని బతికిస్తుంది.

# సోషలిజమే భవిష్యత్తు కావాలి...





"రానున్న కాలంలో సోషలిజమా లేక క్రూరమైన అనాగరిక సమాజమా తేల్చుకోవాల్సిన పరిస్థితి మానవాళి ముందుకు వస్తుంది'' అని 150 సంవత్సరాల క్రితమే మార్క్స్ మహనీయుడు హెచ్చరించాడు. ఆ హెచ్చరిక నేటి ప్రపంచానికి, అందులో మన దేశానికి సరిగ్గా సరిపోతుంది. నేడు సాధారణ మనిషి తాను ఓ అల్లకల్లోల ప్రపంచంలో ఉన్నాననిపించడం సహజం. కానీ కొంచెం లోతుగా ఆలోచిస్తే విరుద్ధ శక్తులను తన గర్భంలో "ప్రపంచం పురిటి నొప్పులు పడుతున్నది." అన్న మార్క్స్ మాటలు ఈ రోజు పరిస్థితులకు సరిపోతాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆరంభం అయిన తరువాత 1929-30 అతి పెద్ద ఆర్థిక సంక్షోభం (గ్రేట్ డిప్రెషన్) కన్నా ఉధృతమైన, సుదీర్ఘమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న కొద్దీ మన దేశంలో లాగానే అనేక దేశాలలో పచ్చి మితవాద ఫాసిస్టు తరహా ప్రభుత్వాలు ఏర్పడుతు న్నాయి. మానవాళి రూపొందించు కున్న ప్రగతిశీల, ప్రజాతంత్ర, లౌకిక విలువలన్నింటి మీద పైశాచిక దాడులు జరుగుతున్నాయి. మహిళల మీద అత్యాచారాలు, అల్ప జాతులు, కులాల మీద హింస పేట్రేగిపోతు న్నది. వెరసి క్రూరమైన మధ్య యుగాలకు మళ్ళించే ప్రక్రియను ఫాసిస్టు తరహా ప్రభుత్వాలు తీవ్రత రం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 20వ శతాబ్దం చివరి వరకూ కనపడ్డ ప్రపంచశాంతి అనే లక్ష్యం రష్యాలో కార్మికవర్గ ప్రభుత్వం పతనం కావడంతో క్రమంగా మసకబారి పోయింది. రెండవ ప్రపంచ యుద్ధంలో చావు దెబ్బలు తిని అమెరికా మిన హా మిగిలిన సామ్రాజ్యవాద దేశాలు చతికిలపడ్డాయి. ఇంగ్లాండ్ ప్రపంచ అధిపత్య స్థానాన్ని అమెరికా కైవసం చేసుకున్నది. ప్రపంచ యుద్ధం ముగిసిన మరుక్షణం నుండి సోవియట్ సోషలిస్ట్ రష్యాని బలహీన పరచడానికి అమెరికా పూనుకున్నది. ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించింది. 1990లలో రష్యా తదితర దేశాల్లో సోషలిస్టు వ్యవస్థలు కూలిపోయిన తర్వాత 30 సంవత్సరాల పాటు అమెరికా నాయకత్వాన సామ్రాజ్యవాద దేశాల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. కానీ 2008లో అమెరికాలోనే ఆరంభమైన ఆర్థిక సంక్షోభం ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టడంతో అమెరికాతో సహా సామ్రాజ్యవాద దేశాలు, మొత్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థే కోలుకోలేని ఇరుకున పడిపోయింది. పర్యవసానంగా యుద్ధాలు, ఘర్షణలు, మారణహోమాలు ప్రపంచమంతా నిత్యకృత్యమయ్యాయి. యుఎన్‌సిహెచ్‌ఆర్ 2023 జూన్ 30 నాటికి విడుదల చేసిన సమాచారం ప్రకారం 32 దేశాలు తీవ్రమైన యుద్ధాల్లో మునిగి ఉన్నాయి. 11 కోట్ల 72 లక్షల మంది తమ దేశాలను విడిచిపెట్టి అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్టుబడిదారీ ప్రపంచాన్ని కూడగట్టడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం ''నూతన ప్రచ్ఛన్న యుద్ధానికి'' (న్యూ కోల్డ్ వార్-ఎన్‌సిడబ్ల్యు) తెరలేపింది. పచ్చి చైనా వ్యతిరేకత, పాశ్చాత్య దేశాలలో ఆసియా వ్యతిరేక జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం లక్ష్యంగా ఈ నూతన ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికా. ఐక్యరాజ్యసమితి తో సహా అన్ని అంతర్జాతీయ వేదికల్ని అమెరికా నిర్వీర్యం చేస్తున్నది. అంతర్జాతీయ తీర్మానాలను మూర?ంగా ఉల్లంఘిస్తున్నది. కానీ మరోవైపు సామ్రాజ్య వాద దేశాలకు వ్యతిరేకంగా బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) వంటి వేదికలు పుట్టుకొ స్తున్నాయి. ఇప్పుడు నలభై దేశాలు ఇందులో తమకు సభ్యత్వం కావాలని దరఖాస్తులు పెట్టుకున్నాయి. యుద్ధం-శాంతి, పర్యావరణం, అసమానతలు లేని అభివృద్ధి శరణార్థుల వంటి అంశాలపై జరుగుతున్న చర్చలలో తీర్మానాలలో అంతర్జాతీయ వేదికల్లో అమెరికా ఒంటరిపాటు అవటం చూస్తున్నాం.

**చరిత్ర ఏం చెబుతోంది ?**

పరిస్థితులు నిరంతరం మారుతూనే ఉంటాయి. కానీ చరిత్ర అనేక పాఠాలను నేటి తరాలకు నేర్పుతూనే ఉంటుంది. అందులో కొన్ని చారిత్రక ఘటనలూ, వాటి ప్రభావాలు, అవి నేర్పే గుణపాఠాలు చిరస్థాయిగా ఉంటా యి. అటువంటి ఓ మహత్తర చారిత్రక పాఠమే రష్యన్ కార్మికవర్గ మహా విప్లవం. 1917 నవంబర్ 7న జయప్రదమైన ఆ మహా విప్లవం మానవ సమాజ చరిత్రను దోపిడీ రహిత ప్రపంచం వైపు మళ్లించింది. నేడు రష్యాలో కార్మిక వర్గ రాజ్యం, సోషలిస్టు వ్యవస్థ లేనప్పటికీ ఆ విప్లవ ప్రకంపనలు ప్రపంచాన్ని కుదిపేస్తూనే ఉన్నాయి అనడం అతిశయోక్తి కాదు. యుద్ధ రహిత, శాంతియుత ప్రపంచాన్ని సృష్టించగల శక్తి ఆధునిక కార్మిక వర్గానికే ఉంటుందన్న చారిత్రక సత్యాన్ని ఆ కార్మిక వర్గ విప్లవం నిరూపించింది. ఆ విప్లవం జయప్రదం అయింది భయానకమైన మొదటి ప్రపంచ యుద్ధం సాగుతున్న కాలంలో. రెండవ ఇంటర్నేషనల్ నాయకత్వం ఆ యుద్ధానికి కారణమైన తమ తమ దేశాల పాలకుల ముందు మోకరిల్లి యుద్ధాన్ని ఆపండని ప్రాధేయపడ్డారు. ఆ సందర్భంలో లెనిన్ "పెట్టుబడి శక్తిని కూలదోయకుండా కార్మికవర్గం చేతిలోకి అధికారం మారకుండా శాంతిని సాధించలేం. సామ్రాజ్యవాద యుద్ధం నుంచి బయటపడలేం" అన్నాడు. దీనికి ఆయన కారల్ మార్క్స్ బోధనలను ప్రామాణికంగా తీసుకున్నాడు. మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థను ఆసాంతం స్కాన్ చేసి మూడు ప్రధాన లక్షణాలను గుర్తించాడు. ఒకటి-ఆర్థిక సంక్షోభాలు, రెండు-అసమాన అభివృద్ధి, మూడు-పై రెండింటి పర్యవసానంగా నిరంతరం యుద్ధాలు. '....పెట్టుబడిదారీ రాజ్యాలు దాని సాంఘిక వ్యవస్థలోని నిత్యం పెరిగే ముడి సరుకుల అవసరం, మార్కెట్లు, చౌకగా దొరికే శ్రమశక్తి వంటి పరిణామాల పర్యవసానంగా నిరంతరం యుద్ధాలకు దిగుతాయి. యుద్ధాలను నివారించాలంటే వాటి ప్రధాన కారణాన్ని నిర్మూలించాలి. అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సోషలిస్టు వ్యవస్థను నిలబెట్టాలి" అని చెప్పాడు. ప్రపంచ శాంతి శాశ్వతంగా నిలబడాలంటే ప్రపంచంలో సోషలిజం ఒక బలమైన శక్తిగా నిర్మితం కావాలి. ఆ శక్తి ఆధునిక కార్మిక వర్గానికే ఉంటుందని మార్క్స్, ఏంగెల్స్‌లు పెట్టుబడిదారీ వ్యవస్థ ఊపందుకుంటున్న దశలోనే (19వ శతాబ్దం ఆరంభం నుండే) గ్రహించారు. 1864లో మొదట అంతర్జాతీయ కార్మిక సంస్థ (మొదటి ఇంటర్నేషనల్)ని ప్రారంభించారు. 1870ల నాటికి ఫ్రాన్స్, జర్మనీల మధ్య భీకరమైన యుద్ధం మొదలయ్యింది. ఇరు దేశాలలోనూ పెట్టుబడిదారీ పాలకులు జాతి ఉన్మాదాలను రెచ్చగొట్టి యుద్ధానికి తమ దేశ ప్రజల్లో మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తుంటే, ఇరు దేశాలలో కార్మిక వర్గం ఈ యుద్ధాల వలన శ్రామిక వర్గానికి కష్టాలే తప్ప లాభం ఉండదని, అందువలన ఇరు దేశాల కార్మికులనూ కార్మిక వర్గ అంతర్జాతీయతపై నిలబెడదామని, యుద్ధాన్ని వ్యతిరేకిద్దామని సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు. సకల దేశ కార్మికులారా ఏకం కండు... జయించడానికి ఓ ప్రపంచముంది'' అని ప్రపంచ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. యుద్ధం-శాంతి సమస్యకు శాశ్వత ముగింపుని వివరిస్తూ "ఆర్థిక కష్టాలు, రాజకీయ చేతగానితనం సృష్టించే గత సమాజాలకు భిన్నంగా ఓ నూతన సమాజం మొగ్గ తొడుగుతున్నది. దాని అంతర్జాతీయ విధానం శాంతి. కారణం (ప్రతి దేశంలో) దాని జాతీయ పాలకులు ఒకరే. - వారే శ్రామికులు" అని స్పష్టం చేశారు. కాగితంపై ఈ రాతల సిరా ఆరకముందే 1871లో పారిస్ కార్మికులు కార్మిక రాజ్య స్థాపన (పారిస్ కమ్యూన్) చేసి 72 రోజులపాటు పాలించారు. భరించలేని పెట్టుబడిదారీ వర్గం, తన ఆగర్భ శత్రువులైన ఫ్యూడల్ పాలకులతో కలిసి రక్తపుటేరుల్లో ముంచి సంబరాలు చేసుకున్నారు. కానీ వారి సంతోషం తెల్లారకుండానే రష్యాలో కార్మిక వర్గం విప్లవాలను ఆవిష్కరించింది. 1905 విప్లవాన్ని అణిచివేసినా మరల 12 సంవత్సరాలలోనే మహత్తర శ్రామిక విప్లవాన్ని జయప్రదం చేసి తొలి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించింది రష్యన్ కార్మిక వర్గం. అధికారంలోకి రాగానే కార్మిక రాజ్యం ప్రపంచ యుద్ధం నుండి వైదొలుగుతూ ప్రకటన గావించింది. మొదటి ప్రపంచ యుద్ధాన్ని తొలి కార్మిక రాజ్యం అంతం చేసింది. 20 సంవత్సరాలు కూడా తిరగకుండా మరలా వచ్చిన రెండో ప్రపంచ యుద్ధంలో (1939-45) నగం కాలం సామ్రాజ్యవాదం తొలి సోషలిస్ట్ రాజ్యం సోవియట్ రష్యాను కూల్చడానికే వెచ్చించింది. వీరోచితమైన ఎర్రసైన్యం, అశేష ప్రజా బలంతో హిట్లర్‌ని మట్టి కరిపించింది. ఫాసిస్టు యుద్ధం నుండి ప్రపంచాన్ని విముక్తి చేసింది. ఆ విధంగా యుద్ధాలనే కాదు, ఫాసిజాన్ని కూడా ఓడించగలిగిన శక్తి కమ్యూనిజానికి, కార్మికవర్గ విప్లవాలకే వుంటుందని రష్యన్ కార్మికవర్గ మహావిప్లవం నిరూపించింది.

**సోషలిజం సాధనే లక్ష్యం కావాలి...**

అందువలన రష్యన్ కార్మిక వర్గ మహా విప్లవ స్ఫూర్తితో కార్మిక వర్గాన్ని విప్లవోన్ముఖులను చేయడమే ప్రధాన కర్తవ్యంగా కృషి ద్విగుణీకృతం కావాలి. అమెరికా తో సహా అన్ని పారిశ్రామిక, అభివృద్ధి చెందిన దేశాలలో సైతం పెట్టుబడిదారీ వ్యవస్థ ఇంక ఫలితాలనివ్వ లేవన్నది జనానికి తేలిపోతున్నది. ప్రత్యామ్నాయం కోసం ముఖ్యంగా యువత వెతుకులాడుతున్న తరుణమిది. కార్మిక, ఉద్యోగ, శ్రామిక పోరాటాలు విస్తృతమవుతున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం చూపలేని స్థితికి మన దేశంలో లాగానే అనేక దేశాల్లో పాలకులు చేరుకున్నారు. రష్యాలో సోషలిస్టు వ్యవస్థ తొలి కార్మిక రాజ్యం కూలి ముప్పై సంవత్సరాలు గడిచిందో లేదో సోషలిజం తిరిగి ప్రపంచ ఎజెండాలోకి వచ్చేసింది. ఆకలి, పేదరికం, నిరుద్యోగం, అవిద్య, ఆర్థిక అసమానతలు లేని, మనిషిని మనిషి దోపిడీ చేయని ఓ ఉన్నత ప్రగతిశీల మానవ సమాజం సోషలిజంలోనే సాధ్యమవుతుందన్న స్పృహ ప్రపంచానికి కలగడం మొదలైంది. ఈ స్థితిలో ఐక్య పోరాటాలు, విశాల ఉద్యమాలు పెంపొందించడమే మన కర్తవ్యం.

# సంక్షా(క్షే)మం!

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల, వసతి గృహాల దుస్థితి స్వయాన హైకోర్టు జోక్యంతో మరో మారు చర్చల్లోకొచ్చింది. వెల్ఫేర్ విద్యాలయాల్లో కనీస మాత్రంగానైనా సదుపాయాల్లేక సమస్యలతో కునారిల్లుతున్నాయని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు తరచూ ఆందోళన చెందుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు. సామాజిక కార్యకర్త ఒకరు ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన దరిమిలా హైకోర్టు స్పందించి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి వసతి గృహంలో పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని తూర్పుగోదావరి ప్రిన్సిపల్ జిల్లా జడ్జిని ఆదేశించింది. విచారణ జరిపి హైకోర్టుకు పంపిన నివేదికలో పేర్కొన్న దారుణాలు హైకోర్టునే దిగ్భ్రాంతి కలిగించాయి. నాలుగొందల మంది విద్యార్థులున్న హాస్టల్‌లో రెండంటే రెండే టాయిలెట్లున్నాయి. బెడ్లు లేక పిల్లలు కింద పడుకుంటున్నారు. చలికాలంలో దుప్పట్లూ ఇవ్వలేదు. ఇటువంటి దయనీయ ఉదంతాలెన్నో ఆ నివేదికలో నిక్షిప్తమయ్యాయి. విస్మయం చెందిన న్యాయస్థానం, అసలు స్కూళ్లు, హాస్టళ్లపై సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణ ఉన్నదా అనే అనుమానం వెలిబుచ్చింది. గురుకుల సొసైటీ సభ్యుల పనితీరుపై విచారణకు, నిధుల నిర్వహణపై ఆడిట్‌కు, గోడి గురుకులంలో తక్షణ సదుపాయా లకు, ఉన్నత స్థాయిలో క్రమానుగత తనిఖీలకు ఆదేశాలిచ్చింది. సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్ తమ ప్రభుత్వమని ముఖ్యమంత్రి, మంత్రులు వల్లె వేయని క్షణం లేదు. సంక్షేమానికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్నామని బస్తీమే సవాల్ అంటున్నారు. మరి వెల్ఫేర్ హాస్టల్స్, స్కూల్స్ అధ్వాన స్థితిపై ఏం సమాధానం చెబుతారు? సంక్షేమ బడులలో చదువుతున్నది సామాజికంగా వెనకబడ్డ బలహీనవర్గాలు, పేద పిల్లలే. డబ్బున్న మారాజుల పిల్లలు ఎలాగూ కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లకే వెళతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి తరగతుల పిల్లలకు దిక్కైన సంక్షేమ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించకుండా ఎలా విద్యనభ్యసిస్తారు? ఇదేనా సామాజిక న్యాయం, సాధికారత? అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, ఆంగ్ల మాధ్యమం, జగన్ మామ.. ఈ ఆశయాలు వెల్ఫేర్ స్కూళ్లను సంక్షోభంలోకి నెడితే సిద్ధిస్తాయా? ప్రస్తుతం అధికార వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తోంది. వెల్ఫేర్ హాస్టళ్లను గాలికొదిలేశాక సామాజిక సాధికారత ఏ రకంగా నెలకొంటుందో ప్రభుత్వం శెలవిస్తే బాగుంటుంది. నవరత్నాల్లో కొన్ని పథకాలకు నగదు బదిలీలు చేసి, అదే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేదల సంక్షేమం అనడం ప్రభుత్వ పాక్షిక దృష్టికోణం. సమాజంలో అన్ని విధాలుగా వివక్షకు గురవుతున్న తరగతుల వారు అభ్యున్నతి చెందాలంటే వారి విద్యకు తొలి ప్రాధాన్యమివ్వాలని యావత్ ప్రపంచం ఘోషిస్తోంది. సకల సౌకర్యాలతో వెల్ఫేర్ స్కూళ్లు ఏర్పాటు చేసినప్పుడే విద్య సాధ్యమవుతుంది. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు ఇవ్వకుండా, పాలు, కూరగాయలు, గ్యాస్ సరఫరా చేసే వెండర్లకు బిల్లులు బకాయిలు పేరబెట్టి, చివరికి మరుగుదొడ్లు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వకుండా వెల్ఫేర్ స్కూళ్లల్లో చదువుకునే పిల్లలు ఐఎఎస్‌లు, ఇంజనీర్లు, సైంటిస్టులు కావాలని కోరుకోవడం ఆయా తరగతులను వంచించడమే అవుతుంది. మిణుకు మిణుకుమనే లైట్లు, , విరిగి పడే శ్లాబులు, రెక్కలు విరిగిన ఫ్యాన్లు, బయటికి వేలాడే వైర్లు, డోర్లు లేని మరుగుదొడ్లు, మూలనపడ్డ ఆర్‌ఒ ప్లాంట్లు, తుప్పుపట్టిన ట్రంకు పెట్టెలు, ప్రహరీ గోడల్లేని భవనాలు.. ఇదీ రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ దుస్థితి. హైకోర్టు మొట్టికాయలతోనైనా సంక్షేమ పాఠశాలల స్థితిగతుల మెరుగుదలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. అప్పటికి వేడి చల్లార్చేందుకు ఏవో ఒకటీ అరా స్కూళ్లల్లో పైపై ఉపశమన చర్యలకు పరిమితం అయితే ప్రభుత్వంపై ప్రజల్లో, సామాజిక తరగతుల్లో నమ్మకం పోతుంది. సర్కారు ఇప్పటికైనా మేల్కోవాలి.

# దళిత వాడలలో పర్యటించిన బద్వేల్ మున్సిపల్ కమిషనర్



బద్వేల్ ప్రజా పాలనప్రతినిధి : పట్టణానికి ముఖ్యమంత్రి సభలో 130 కోట్లు నిధులను విడుదల చేసి బద్వేల్ అభివృద్ధికి పాటుపడతానని చెప్పిన ఇంతవరకు అభివృద్ధి చేయకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని ఎస్సీల స్మశాన స్థలాలను అభివృద్ధి చేస్తామని ప్రగల్బాల్ పలికిన మున్సిపల్ పాలకులు అభివృద్ధి చేయడం లో విఫలమయ్యారని సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు పేర్కొన్నారు. సిపిఐ వార్డు పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం 31 వార్డును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేందర్ నగర్ లో స్మశాన స్థలానికి నిధులు కేటాయించిన ఒక టిప్పు కంకర ఒకటి ఇసుక దానిలో వేసి వదిలేయడం దుర్మార్గంలో వెంటనే ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని. వెంటనే స్మశాన స్థలానికి పోవు దారిని సిసి రోడ్లు వేసి స్మశాన పోవు దారిలో ఉన్న కాలవపై బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కాలనీలో డ్రైనేజీ కాలనీ లేకపోవడం వల్ల ఎస్సీ కాలనీల చుట్టూ మురికి నీరు చేరి రోగాల బారిన పడే స్థితి ఏర్పడిందని ఈ డ్రైనేజీ వ్యవస్థ మున్సిపల్ కమిషనర్ గారికి కనపడలేదా కనపడిన పట్టిన పులిహరించడం కమిషనర్ గారి వివక్షకు నిదర్శనమని వారన్నారు రోజు వార్డులలో పర్యటిస్తున్నాను మధ్యలో మున్సిపాలిటీ చాలా బాగా ఉందని చెప్పి చెప్పుకుంటున్న కమిషనర్ గారికి దళితవాడలో ఉన్నటువంటి మురికి కాలువలు వేయని సిసి రోడ్లు ఆయనకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ గారు ఎస్సీ కాలనీల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి కాలనీలలో శుభ్రతకు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఇలాంటి స్థితికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలనివాళ్లు డిమాండ్ చేశారు. జనవరిలో క్యాబినెట్లో ఎస్సీ కాలనీల స్మశాన వాటిక లకు అభివృద్ధి చేయాలని జీవో పాస్ చేసిన ఇంత వరకు దాన్ని ఎందుకు అభివృద్ధి చేయరో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య,సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి జిఎల్ నరసింహ, సభ్యులు నాగేష్, రమణ, మునిరత్నం, %నస్త్రజూం% సభ్యులు వెంకటేష్, నాగయ్య, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి జర్నలిస్టుల సమస్యలు తెలుసు



భీమవరం, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు పూర్తిగా తెలుసునని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి గాను ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో భీమవరం నియోజకవర్గ జర్నలిస్టులు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఒకటైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు కూడా జరుగుతుందని అన్నారు. ఈ హామీని కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా అమలు చేయడానికి మంత్రివర్గంలో ఆమోదం తెలపడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను దాదాపు 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మందికి పైగా పేదలకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం... ప్రతిష్టాత్మకం

**ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పని చేయండి**
**గోళ్లపాడులో జరిగే కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి :**
**మంత్రి అంబటి పిలుపు**




సత్తెనపల్లి : ప్రజాపాలన :ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ప్రతిష్టాత్మకమని, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో ముప్పాళ్ళ మండల నాయకులతో జరిగిన సమీక్ష – సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముప్పాళ్ళ మండలం వైయస్ఆర్సీపీ అధ్యక్షులు నక్కా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ 9వ తేదీన సాయంత్రం మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలో జరిగే వై ఏ పి నీడ్స్ జగన్ కార్యక్రమానికి క్షేత్రస్థాయి, నుండి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులు ,నాయకులు, వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల బాధ్యులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. సంక్షేమ బోర్డు ఆవిష్కరణ, రాత్రి బస, మరుసటి రోజు జెండా ఆవిష్కరణ ,ఇంటింటికి ప్రచారాన్ని సమిష్టి గా సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు.పక్కాల సూరిబాబు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంస్కరణతో కూడిన పరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ సంస్కరణల ఫలాలు పేదలకు తిరిగి మళ్లీ అందాలంటే ముఖ్యమంత్రిగా జగనన్న కొనసాగాలని, ఈ విధంగా ప్రజలను మనమందరం చైతన్యం చేయాల్సిన అవసరత ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంజీఆర్ లింగారెడ్డి, జెసిఎస్ మండల ఇంచార్జ్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, బాసులింగారెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, స్థాయిరెడ్డి పలు గ్రామాల సర్పంచులు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## బీచ్ లో ఏర్పాట్లపై చీఫ్ విప్ ముదునూరి సమీక్ష



నరసాపురం, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈనెల14 వ తేదీనుండి కార్తీకమాసం ప్రారంభం కానుండడంలో మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం ఆర్డీవో డాక్టర్ అచ్యుత అంబరీష్ అధ్యక్షతన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు వివిధశాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా పేరుపాలెం బీచ్ కి పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని ముఖ్యంగా శని, ఆదివారాలలో పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తారని పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని బీచ్ లో ప్రమాద స్థలాలను గుర్తించి నిఘా పెట్టాలని మహిళల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఆదేశించారు. బీచ్ లో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలని పర్యాటకుల కొరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని సీసీ కెమెరాలు, లైఫ్ జాకెట్లను ఏర్పాటుచేసి గజ ఈత గాళ్ళను నియమించాలని పర్యాటకులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నియంత్రించాలని ఆయా శాఖల అధికారులను ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. బీచ్ లో ఏర్పాట్ల కొరకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆర్డీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు జడ్పిటిసి తిరుమల బాబ్జి నరసాపురం, మొగల్తూరు మండలాల తాసిల్దార్లు ఎస్ ఎం ఫాజిల్, జి.అనిత కుమారి, సీఐ జి.శ్రీనివాస్ యాదవ్, అందె భుజంగరావు, తిరుమాని లక్ష్మీనరసింహమూర్తి, కేపీపాలెం సర్పంచ్ అందే వెంకటలక్ష్మి, ఎంపీటీసీ అందే ముక్తేశ్వర రావు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షితంగా, ఆనందంగా దీపావళి జరుపుకోవాలి




నూజివీడు, నవంబర్ 07, ప్రజాపాలన ప్రతినిధి: సురక్షితంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో దీపావళిని ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారి వెంకట విశ్వనాథ్ కాకర్ల తెలిపారు. నూజివీడులో ఆయన స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ఏటా మాదిరిగానే దీపావళి వేడుకల సందర్భంగా టెంపరరీ క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నూజివీడు కార్యాలయ పరిధిలో ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాలకు చెందిన ఔత్సాహిక వంతులైన వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ధ్రువీకరణ పత్రాలు, చలానాలతో టెంపరరీ క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటుకు దరఖాస్తులు చేస్తే పరిశీలించి అనుమతులు ఇస్తామన్నారు. ప్రతి క్రాకర్స్ స్టాల్ వద్ద ఏ విధమైన అగ్ని ప్రమాదం చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అవసరమైనన్ని నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు అగ్ని నిరోధక పరికరాలు వెంటవంచాలన్నారు. స్టాలు, స్టాలుకు మధ్య మూడు మీటర్ల దూరం తప్పనిసరిగా ఉండాలన్నారు. నిబంధనలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆంధ్రప్రదేశ్‌లోనే ఆరోవ హాస్పిటల్ గా డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ గుర్తింపు

**డాక్టర్ .అంజిరెడ్డి హాస్పిటల్ కు..అభినందనలు**
**తెలిపిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి ఐ.ఏ.ఎస్..**



పల్నాడు జిల్లా ..నరసరావుపేట. నవంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ లో ఆరవ హాస్పిటల్ గా పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ ఉండటం సంతోషకరమని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరెడ్డికి అభినందనలు అని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి అన్నారు. మంగళవారం డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ మీడియా సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ లేతోటి. శివశంకర్( ఐఏఎస్) మాట్లాడుతూ.. పుట్టుకతో మూగ చెవి మాటల రాకపోవడం.. లేక మేనరికం వల్ల మీ పిల్లలకు మాటలు వినికిడి రాకపోవడం జరుగుతుంది ఇలా మాటల రాణి వారికి వినికిడి లోపం ఉన్నవారికి ఆంధ్రప్రదేశ్ లోనే ఆరవ హాస్పిటల్ గా డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ కి గుర్తింపు వచ్చింది. ఈరోజు ముఖ్య ఉద్దేశంగా నలుగురు పిల్లలకు మాటల రాణి వారికి వినబడిన వారికి సర్జరీ చేసి వారికి మాటలు మాటల మాట్లాడాలా వినికిడి వినపడేలా ..ఈరోజు స్విచ్ ఆన్ ఆఫ్ కార్యక్రమం నా చేతుల మీదుగా జరగడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు.ఇలాంటి పిల్లలు ఇంకెవరైనా ఉంటే ఇక్కడ అంజిరెడ్డి హాస్పిటల్ సంప్రదించి మీ పిల్లలు భవిష్యత్తు కోసమై అంజిరెడ్డి హాస్పిటల్ ఉందని గుర్తించండి. మీ పిల్లలకు చేసే సర్జరీ పేరే కంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీఅంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి హాస్పటల్ చైర్మన్ డాక్టర్..శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూకాంక్లియర్ ఇంప్లాంట్ స్విచ్ ఆన్ ఆఫ్ కార్యక్రమానికి వచ్చిన పల్నాడు జిల్లా కలెక్టర్ లేతోటి. శివశంకర్ కి ముందుగా ధన్యవాదాలు.. గత సంవత్సరం నుంచి సుమారుగా 20 మంది చిన్న పిల్లలకు వినికిడి లోపం ఉన్నవారికి మా హాస్పిటల్ లో సర్జరీలు చేసి వారికి వినబడేలా మాట్లాడేలా విజయవంతం చేయడంలో చెప్పుకోదగ్గ హాస్పిటల్ అంజిరెడ్డి హాస్పిటల్ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోనే ఆరోవ హాస్పిటల్ గా గుర్తింపు వచ్చినందుకు ధన్యవాదాలు... ఈ కార్యక్రమానికి ఒక ఆరుగురు పిల్లలకు వారికి వినపడేలా స్విచ్ ఆఫ్ ఆన్ చేసినందుకు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా యస్.ఈ. సత్యానంద్



నందిగామ నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: ఏపీ సిపి డిసిఎల్ ఎన్టీఆర్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజ నీర్ ఇంజనీర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సత్యానంద్ నందిగామ పట్టణంలోని శాసనమండలి సభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా బా ధ్యతలు స్వీకరించిన సత్యానందకి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నంది గామ నియోజకవర్గంలోని పలు మండలాల్లో అవ స రమైన సబ్ స్టేషన్ ల ఏర్పాటు, అదనపు ట్రాన్స్ఫార్మ ర్ల ఏర్పాటు, విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు సంబంధించి పలు అంశాలపై చర్చించారుఈ కార్యక్రమంలో ఇతర విద్యుత్ శాఖ అధికారులు, డీఈ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు

## పది లక్షల 75 వేలు చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



గుంటూరు జిల్లా. గుంటూరు. నవంబర్ 7. (ప్రజాపాలన ప్రతినిధి. )నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు సిఫార్సు లేఖలతో మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ –రూ. 10లక్షల 75 వేలు విలువ చేసే చెక్కుల పంపిణీలి– ప్రజారోగ్యానికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం : ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలురాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయాలు సిఫార్సు లేఖల ద్వారా మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు.. నరసరావుపేట లోని, ఎంపీ కార్యాలయంలో శ్రీ కృష్ణ దేవరాయలు అందజేశారు. మొత్తం 11 మంది లబ్దిదారులకు, రూ. 10లక్షల 75వేలు విలువ చేసే చెక్కులను అందజేశారు. ఇందులో అత్యధికంగా సత్తెనపల్లి కి చెందిన పుణ్యాల ఆంజనేయరెడ్డికి రూ. లక్ష 80వేల చెక్కు మంజూరు అయ్యింది.

## నవరసపురంలో తెదేపా భవిష్యత్తు గ్యారెంటీ

నరసాపురం, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మంగళవారం నరసాపురం మండలం పాత నవరసపురం, కొత్త నవరసపురం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పాల్గొని గ్రామాలలోని ఇంటింటికి తిరిగి రాజమండ్రి మహానాడులో తెదపా అధినేత నారా చంద్రబాబు నాయుడు మినీ మెనీఫెస్టోలో మహిళలకు, రైతులకు, యువతకు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకంలోని అంశాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రంగాలలో విఫలమైందని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళా సాధికారత సాధించాలన్నా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో తెదేపా ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వర రావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 10 న చెకు ముకి టాలెన్ట్ టెస్ట్

పోరుమామిళ్ల : నవంబర్ 7: ప్రజా పాలన ప్రతినిధి ఈ నెల 10న పోరుమామిళ్ల మండలం లోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాల లకు చెందిన 8,9,10, వ తరగతుల విద్యార్థులు (బాల, బాలికలు) జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ స్కూల్ లెవెల్ లో ఈనెల 10వ తేదీన నిర్వహించడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి జి.గురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్ ,ఖాసీం వల్లి తెలిపారు.మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 సంవత్సరం జనవరి నెల 27,28 తేదీలలో జరుగుతుందని విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## చీఫ్ విప్ ముదునూరికి జర్నలిస్టుల కృతజ్ఞతలు



నరసాపురం, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారని అర్హులైన జర్నలిస్టులు ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుని ఆదిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్ల నివాస స్థలం ఇచ్చేందుకు క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా మంగళవారం నరసాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ- జర్నలిస్టుల భాగస్వామ్యంలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని దీనిపై త్వరలోనే విధివిధానాలు ఖరారుచేసి స్థలాల కొనుగోలుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పండరి త్రినాథ్, సీనియర్ జర్నలిస్టులు మారుతి, రంగా, బాలకృష్ణ, నాని, రాము, సూర్యనారాయణ, ఆనందరాజు, బాబు, రాజు, సందీప్, కొండబాబు,రాజేష్,విజయ్,రాంబాబు,పండు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి: మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధిఎన్టీఆ ర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘు రామ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రైతు సంఘం నాయకులు మ రియు తెలుగుదేశం పార్టీ నాయకులు జగ్గయ్యపేట మండలంలో రెడ్డి నాయక్ తండ మరియు అన్నవరం గ్రామాలలో పర్య టించి దెబ్బతిన్న పంటలను పరిశీ లించారు.ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ రైతుల ఆందోళనను వైయుస్సార్ ప్రభుత్వం గాలికి వ దిలేసిందన్నారు.జగ్గయ్యపేట మండలంలో రెడ్డినా యక్ తండాలో 40 సంవత్సరాల క్రితం ఉన్న స్కీం ప ట్టించుకోకుండా సాగునీరు అందకపోవడం వల్ల మం డలంలో సుమారు వరి 200 ఎకరాల్లో 150 ఎకరాల సుమారు పంట ఎండిపోవడంతో రైతులు కన్నీరు ము న్నీరు అవుతున్నారు. ఇంకా ఇతర పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి అన్నారు.తాతయ్య మాట్లా డుతూప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల రైతులకు కంట కన్నీరు మిగిలింది అన్నారు. మిర్చి, వరికి రైతు లు పెట్టుబడి పెట్టి నీరంధక నష్టపోయారన్నారు.చం ద్రబాబు నాయుడు హాయంలో ముత్యాల స్కీమ్ శం కుస్థాపన చేసి రైతులకు సాగునీరు అందించాలని కృ షి చేస్తే ఈ ప్రభుత్వం స్కీం స్థలాన్ని వేదాద్రి కి మార్చి పనులు ఆపు వేయడం వల్ల రైతులు సాగునీటికి చా లా ఇబ్బందులు పడుతున్నారన్నారు.జగ్గయ్యపేట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుల ను పూర్తిగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారుఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొరా రు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహా రావు,చినకేసి రాంబాబు, తెలగొర్ల రామయ్య,చినకేసి బ్రహ్మం, బెల్లంకొండ రాము, వంకాయలపాటి శ్రీనివా సరావు, చిల్లా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ వన సమారాధనకు ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావుకు ఆహ్వానం



నందిగామ నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ నేతలు మర్యా దపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ నెల 19 న వి జయవాడ నగరంలోని కొత్తూరు తాడేపల్లిలో నిర్వ హించనున్న మాదిగల ఆత్మీయ మన సమారాధనకు మొండితోక జగన్ మోహన్ రావుని ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానాన్ని అందజేశారుఈ కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పేదల అభ్యున్నతికి చంద్రబాబు విశేష కృషి

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి**

**చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు**

**గొనసపూడి నుంచి ఇంకొల్లు వరకు ఎమ్మెల్యే ఏలూరి మహా పాదయాత్ర**

**జోరు వానలోను వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, జోరు వానలోనూ అపూర్వ స్పందన**

**అడుగున ఎమ్మెల్యేకు జన నీరాజనం, హారతులు ఇస్తూ, పూలతో స్వాగతం పలికిన మహిళలు, యువత**



పర్చూరు, నవంబర్ 07, ప్రజాపాలన : పేదల అభ్యున్నతే లక్ష్యంగా, తెలుగుదేశం ప్రభుత్వహయాంలో, చంద్రబాబు అహర్నిశలు శ్రమించా రని,అధినేత చంద్రబాబుపై కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేశారని, ప్రజలందరి ఆదరాభిమానాలతో, చంద్ర బాబు క్షేమంగా బయటకు వచ్చారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం గొనసపూడి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో,వర్షాలు సకాలంలో కురవాలని, చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, క్వాష్ పిటిషన్ సక్సెస్ కావాలని,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా జరిగిన సభలో, ఆయన మాట్లా డుతూ, ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణను చూసి, వైసిపి ప్రభుత్వం ఓర్వలేక, కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించిందని మండి పడ్డారు. రాష్ట్రంలో వైసిపి అరాచక, దౌర్జన్య పాలనను ప్రశ్నిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తున్న చంద్రబాబును, రాజకీయంగా ఎదుర్కోలేక, అవి నీతి మరక అంటించాలనే కుట్రతో,తప్పుడు కేసులు నవెూదు చేసి, మానసికంగా ఇబ్బందులు పెట్టారన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినా, ప్రజలందరూ ఆయన క్షేమం కోసం ప్రార్థనలు చేసస్తూ, మచ్చలేని చంద్రుడు చంద్రబాబు అంటూ, గొంతెత్తి ప్రజా క్షేత్రంలో వైసిపి అరాచక పాలన తీరును ఎండగట్టారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వేల కోట్ల అక్రమ సంపాదనతో, అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రతిపక్ష పార్టీలపై దాడులు, అక్రమ కేసులు బనాయిసస్తూ రాక్షసానందం పొందుతున్నాడని మండిపడ్డారు. తన ఖజానా నింపుకోవడం కోసం, ముఖ్యమంత్రి అక్రమ మార్గంలో, అన్ని వ్యవస్థల్లోని లోపాలను, తనకనుకూలంగా మార్చుకొని, అక్రమ సంపా దనకు తెరలేపార న్నారు. చంద్రబాబు హయాంలో, రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిస్తే, వైసిపి పాలనలో అట్టడుగు స్థాయికి చేరుకుం దన్నారు. రాష్ట్రంలో రైతులు ఇబ్బందుల్లో ఉన్నా, సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం, తనకేమీ పట్టనట్లు ప్యాలెస్‌లో కూర్చొని, చోద్యం చూస్తు న్నాడని మండిపడ్డారు.కరువు, కాటకాలతో, రైతులు అలమటిస్తుంటే, ముఖ్యమంత్రి కానీ, మంత్రులకు కానీ, రైతులను పలకరించే తీరిక లేద న్నారు. వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించిందన్నారు. అన్నదాతలకు యంత్ర పరికరాలు, సబ్సిడీపై అందజేసే డ్రిప్పులు, ఎరువు లు, విత్తనాలకు మంగళం పాడిందన్నారు.

వేలాదిమందితోపాదయాత్ర.

గొనసపూడిలో వేలాదిమంది ప్రజల హర్షద్వానాలమధ్య, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో, ప్రత్యేక పూజల అనంతరం,ఎమ్మెల్యే ఏలూ రి మహా పాదయాత్ర ప్రారంభించారు. వేలాదిమంది వెంట కదిలి రాగా, యాత్ర జనసంద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ని డా. అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను అందిసస్తూ, సమస్యలను తెలుసుకుంటూ, ముందుకు కదిలారు. మహిళలు అడుగడుగునా హారతులు ఇస్తూ, పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి హామీ ఇస్తూ, ఎమ్మెల్యే ఏలూరి ముందుకు సాగారు. వ్యవసాయం సక్ర మంగా లేదని, వర్షాలు లేక అల్లాడుతున్నామని,ఎకరానికి 20 వేల పెట్టుబడులు పెట్టామని, 30 ఏళ్లుగా ఎప్పుడూ ఈ సమస్య లేదని, రైతులు ఎమ్మెల్యే ఏలూరికి వివరించారు. పంట భూములు, బీడు భూములుగా దర్శనమిస్తున్నాయని, తమ ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో, దళితుల అభ్యున్నతిని విస్మరించి,దాడులు చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ప్రజలంతా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, అక్రమా లను గమనిస్తు న్నారని, రాబోయే ఎన్నికల్లో,ఓటు అనే వజ్రాయుధంతో, తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మార్గమధ్యంలో రైతులను పల కరిస్తూ, వ్యవసాయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

**జోరు వర్షంలోనూ... నడలని సంకల్పం**

ఎమ్మెల్యే ఏలూరి చేపట్టిన మహా పాదయాత్రలో జోరు వానలోనూ, ప్రజలంతా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా,మహిళలు, వృద్ధులు, యువత అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలనే దృఢసంకల్పం తో, ఎమ్మెల్యే ఏలూరి వెంట కదం తొక్కారు.

అడుగడుగున హారతులు

ఎమ్మెల్యే ఏలూరి చేపట్టిన మహా పాదయాత్రలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జై చంద్రబాబు, జై తెలుగుదేశం, జై ఏలూరి అంటూ,పె ద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీసి, ఏలూరికి హారతులు ఇచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఏలూరి మంత్రి కావాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ పాదయాత్రలో అమలాపురం కళాకారుల కేరళనృత్యం అందరిని ఆకట్టుకుంది.

ఇంకొల్లు సరిహద్దుల్లో ఘన స్వాగతం.

చిన్నగంజాం మండలం గొనసపూడి నుంచి ఇంకొల్లుకు చేరుకున్న మహా పాద యాత్రకు, ఇంకొల్లు సరిహద్దుల్లో భీమవరం వద్ద, ఇంకొల్లు మండల నాయకులు ఎమ్మెల్యే ఏలూరికి ఎదురేగి, పూలవర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ, అభిమాన నాయకుడితో సెల్ఫీలు దిగారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కదిలి వచ్చిన నేతలు.

ఎమ్మెల్యే ఏలూరి మహా పాద యాత్రకు,నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. జన సైనికులు సైతం పాదయాత్రలో పాల్గొని,ఎమ్మెల్యే ఏలూరికి మద్దతు తెలిపారు. గొనసపూడి ఇంకొల్లు రహదారి జనసంద్రంగా మారింది. ప్రధా న రహదారి వనువుమయాన్ని తలపించింది. ఈ యాత్రలో పర్చూరు నియోజకవర్గ అబ్జర్వర్ వేల్పుల సింహాద్రియాదవ్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నలగల రాజశేఖర్ బాబు, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్ల మెంట్ కార్యదర్శి బత్తుల శ్రీనివా సరావు, వాణిజ్య విభాగం పార్ల మెంట్ అధ్య క్షుడు కొంద్రగుంట శ్రీహరి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామకృష్ణ,మండల అధ్యక్ష, ప్రధాన,కార్యదర్శులు పోద వీరయ్య, ఆజాద్, నాయుడు హను మంత రావు, నల్లపనేని రంగయ్యచౌదరి, షేక్ షంషుద్దీన్, కొరటాల సురేష్, తాటి నాగేశ్వరరావు, గొట్టిపాటి వెంకట్రావు, తిరుమలశెట్టి శ్రీహరి, షేక్ ఖాసిం, గొనసపూడి గ్రామ సర్పంచ్ దీప్తి విక్రమ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ

**ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్య సంరక్షణే లక్ష్యం**

**సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మంత్రి అంబటి రాంబాబు**



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం 12 వ వార్డులో జరిగిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. అనేక సంస్కరణతో ప్రజలకు చేరువైందని వివరించారు. వైద్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రాత్మకమన్నారు. చాలామందికి తమ శరీరంలో ఏ ఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయని బీపీ , షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారంపర్యవ్యాధులు ఈ కోపకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సిబ్బంది వాలంటీర్లు నేరుగా వచ్చి రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా వారికి ఏ రకాల జబ్బులు ఉన్నాయో తెలుసుకొని వెంటనే వారికి చికిత్సను ప్రారంభించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహద పడుతుందన్నారు. ప్రతి శిబిరంలో ఇద్దరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో పాటు గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీల నుంచి ఇద్దరు చొప్పున మొత్తంగా నలుగురు వైద్యులను అందుబాటులో ఉంటున్నారన్నారు.ఉచితంగా పరీక్షలు.. మందులు ప్రతి క్యాంపులో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచారన్నారు గత పరిపాలనలో ఏ ప్రభుత్వము ఈ స్థాయిలో నేరుగా వైద్య శిబిరాలను నిర్వహించలేదని, ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా స్పెషలిస్టు వైద్య సేవలు గడప వద్దకే రావటం స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్. లోకా కళ్యాణి, పక్కాల సూరిబాబు, వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్ ,పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, లోకామాధవ్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు





చంద్రర్లపాడు నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని పొక్కునూరు కాసరబాద గ్రామాలలో ఇటీవల పూర్తయిన గడపగడపకు మన ప్రభుత్వ కా ర్యక్రమం పై ఒక సమీక్ష సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పరిష్కారం కాని సమ స్యలు ఇంకా ఏమైనా ఉన్నట్లయితే ఆయన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే ప్రయత్నం చే స్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారుగ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం ప్రజ లు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు ప్రాధా న్యమిచ్చి.ఆయా పనులకు తీర్మానం చేయించి జీజీ ఎంపీ పనుల్లో నిధులు మంజూరు చేయించి త్వరిత గతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారుప్రజలు అడిగిన రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మా ణానికి అవసరమైన అంచనా ప్రణాళికలను త్వరి త గతిన రూపొందించి.ప్రతిపాదనలు పంపాలని అధికా రులను ఆదేశించిచారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మాస్ మహారాజ్ "ఈగల్" పై ఇంట్రెస్టింగ్ బజ్.!




టాలీవుడ్ మాస్ మహారాజ రవితేజ ఇప్పుడు తనదైన షేడ్స్ తో పలు సాలిడ్ పాత్రలు ఎంచుకుంటూ క్రేజీ చిత్రాలు చేస్తున్న సంగతి చూస్తున్నాము. ప్రతి సినిమాకి కూడా ఏదొక వైవిధ్యతను చూపిస్తూ జస్ట్ ఈ కొన్ని నెలల్లోనే ఎన్నో చిత్రాలు తాను అందించారు. మరి రీసెంట్ గా "టైగర్ నాగేశ్వరరావు" గా వచ్చిన మాస్ మహారాజ్ ఈ నెక్స్ట్ చిత్రంగా అయితే "ఈగల్" తో రాబోతున్నారు.అయితే ఈ సినిమా నుంచి నిన్న టీజర్ చూసాక మాత్రం అందరిలో ఒక్కసారిగా భారీ అంచనాలు స్టార్ట్ అయ్యాయి. చాలా వరకు ఎవరూ కూడా ఈ టీజర్ ఈ లెవెల్లో ఉంటుంది అని అనుకోలేదు. అందుకే ఈగల్ పై కూడా ఇప్పుడు సాలిడ్ హైప్ స్టార్ట్ కాగా ఈ సినిమా రిలీజ్ పట్ల ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ అయితే వినిపిస్తుంది.సినిమా ఎలాగో అనుకున్న ప్లాన్ ప్రకారం కంప్లీట్ అవుతుంది. దీనితో సినిమా మరికాస్త ముందుకు వచ్చినా ఆశ్చర్యం లేదని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే కొన్ని పరిస్థితులు కానీ మేకర్స్ కి అనుకూలంగా మారితే అనుకున్న దానికంటే చాలా ముందే ఈగల్ థియేటర్స్ లో దిగిపోవచ్చుని తెలుస్తుంది. లేదా సంక్రాంతి బరిలోనే రిలీజ్ అవుతుందట.

## వింటేజ్ మహేష్ మాస్ స్వాగ్ తో "గుంటూరు కారం" దం మసాలా..



ప్రస్తుతం మన టాలీవుడ్ లో మంచి మోస్ట్ అవైటెడ్ గా ఉన్న ఫస్ట్ సింగిల్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో చేస్తున్న సాలిడ్ చిత్రం "గుంటూరు కారం" ఫస్ట్ సింగిల్ అనే చెప్పాలి. ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సాంగ్ ని మేకర్స్ ఎట్టకేలకు త్రివిక్రమ్ బర్త్ డే కానుకగా ఈరోజు రిలీజ్ చేయగా ఈ మాస్ ట్యూన్ మాత్రం ఫ్యాన్స్ కి మాస్ మీల్స్ పెట్టింది అని చెప్పొచ్చు.మెయిన్ గా రామ జోగయ్య శాస్త్రి ఇచ్చిన సాహిత్యం మహేష్ క్యారెక్టర్ తన కోసం తాను చెప్పుకునేవి కొన్ని త్రివిక్రమ్ అండ్ మహేష్ కాంబినేషన్ కి పర్ఫెక్ట్ గా సెట్ అయినట్టు అనిపించాయి. అలాగే థమన్ కూడా మంచి ట్యూన్ ని సెట్ చేయగా ఫస్ట్ సింగిల్ గా అయితే మేకర్స్ ఫ్యాన్స్ కి మంచి ట్రీట్ ని ఇచ్చారు అని చెప్పొచ్చు. ఇక ఈ సాంగ్ లో మాత్రం మెయిన్ గా మహేష్ కంప్లీట్ డామినేషన్ తో అదరగొట్టేసాడు అని చెప్పొచ్చు. చాలా కాలం తర్వాత ఓ కంప్లీట్ మాస్ రోల్ తో వింటేజ్ బాబుని మళ్ళీ చూపించాడు అని చెప్పాలి. తనపై కనిపించిన ప్రతీ విజువల్ కూడా మంచి ఎంజాయ్ చేసే విధంగా ఈ సాంగ్ లో కనిపిస్తుంది. అలాగే సినిమాలో కూడా త్రివిక్రమ్ ఓ రేంజ్ లో మహేష్ ని ప్రెజెంట్ చేసినట్టుగా కూడా అనిపిస్తుంది. ఇక ఇదెలా ఉంటుందో తెలియాలి అంటే వచ్చే ఏడాది జనవరి 12 వరకు ఆగాల్సిందే.

## ఒటీటీ కొత్త రూల్ తో ఆ సినిమాలపై ఎఫెక్ట్




సంక్రాంతి రేసులో వచ్చే ఏడాది ఏకంగా ఆరు సినిమాలు రెడీగా ఉన్నాయి. ఈ సినిమాలన్నీ కూడా వేటికవే ప్రత్యేకం. అలాగే ఎవరూ కూడా రిలీజ్ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. కచ్చితంగా అనుకున్న డేట్ కి రిలీజ్ చేయడం ఖాయం అని నిర్మాతల నుంచి వినిపిస్తోన్న మాట. నిర్మాతలు ఎందుకు ఇంత కచ్చితంగా ఉన్నారనేది ఎవరికి అర్థం కాని విషయం. ఇదిలా ఉంటే ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థలు నిర్మాతలకి కొత్త రూల్ తో షాక్ ఇచ్చాయి. సంక్రాంతి సమయంలో వచ్చే సినిమాలు హిట్ అయితే నాలుగు వారల తర్వాత రిలీజ్ చేయడానికి, ఒక వేళ ఫ్లాప్ అయితే మాత్రం రెండు వారాలు పూర్తయిన వెంటనే ఒటీటీలో రిలీజ్ చేయడానికి ఒప్పుకుంటేనే డిజిటల్ రైట్స్ తీసుకుంటాం అని కండిషన్స్ పెట్టాయంట. ఇక తప్పనిసరి పరిస్థితిలో నిర్మాతలు కూడా ఈ కండిషన్ కి ఒకే చెప్పి సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో సినిమా థియేటర్స్ లో రిలీజ్ అయిన 8 వరాల తర్వాత మాత్రమే ఒటీటీలో రిలీజ్ చేయాలని నిర్మాతలు డిమాండ్ ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే ఇప్పుడు ఒటీటీ సంస్థలు పెట్టిన 2 నుంచి 4 వరాల గ్యాప్ కి ఒకే చెప్పేశారు. దీనికి కారణం కూడా ఉంది. ముందే డిజిటల్ ఒప్పందాలు జరిగిన కూడా సినిమా ఫ్లాప్ అయితే అనుకున్న ధర కంటే 30 నుంచి 40 శాతం కట్ చేసి నిర్మాతలకి ఇస్తున్నారంట. ఈ కారణంగానే నిర్మాతలు కూడా సేఫ్ జోన్ లో ఆలోచించి సంక్రాంతి సినిమాల వరకు ఒటీటీ కంపెనీలు పెట్టిన నిబంధనలకి ఒప్పుకున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఒక వేళ ఈ నిబంధన అన్ని సినిమాలకి అమలు చేస్తే మాత్రం కచ్చితంగా థియేటర్స్ లో జరిగే సినిమా బిజినెస్ మీద ప్రభావం పడుతుంది. ఇప్పటికే ఒటీటీల కారణంగా థియేటర్స్ ఆక్యుపెన్సీ తగ్గిపోయింది. బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే థియేటర్స్ కి ప్రేక్షకులు వెళ్లి సినిమా చూస్తున్నారు. ఎవరేజ్ టాక్ వచ్చిన కూడా ఆ సినిమా బ్రేక్ ఈవెన్ అందుకోవడంలో ఫెయిల్ అవుతోంది. మరి ఈ కొత్త నిబంధన ఫ్యూచర్ లో ఎలాంటి ప్రభావం చూపిస్తుంది అనేది చూడాలి.

## "భగవంత్ కేసరి" బాక్సాఫీస్ కా సెలెబ్రేషన్స్ కి వేదిక ఫిక్స్.!




నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ నటి శ్రీలీల ఒక ముఖ్య పాత్రలో దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కించిన హిట్ చిత్రం "భగవంత్ కేసరి". మరి బాలయ్య కెరీర్ లో హ్యాట్రిక్ ఘన విజయంగా ఈ చిత్రం నిలవగా మేకర్స్ ఇప్పటికీ సక్సెస్ టూర్ లు కూడా స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. మరి లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఓ గ్రాండ్ సక్సెస్ సెలెబ్రేషన్ ఈవెంట్ ని అయితే ప్లాన్ చేశారు. మరి ఈ నవంబర్ 9న హైదరాబాద్ జె ఆరి సి కన్వెన్షన్ లో అయితే ఈ సినిమా బాక్సాఫీస్ కా షేర్ సెలెబ్రేషన్ ని చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో భగవంత్ కేసరి యూనిట్ ఈ సినిమా సక్సెస్ ని మాత్రం ఓ రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# గేమ్ ఛేంజర్.. నెగెటివ్ వైబ్ లో బిగ్ ప్లాన్?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ గేమ్ ఛేంజర్ సినిమాను ఏ క్షణంలో మొదలుపెట్టాడో కానీ ఈ సినిమా హైపో క్రియేట్ చేయడం కంటే కూడా అంచనాలను అంతకంతకూ తగ్గిస్తూనే ఉంది. సరైన అప్డేట్స్ ఇవ్వకపోవడం మేజర్ మైనస్ పాయింట్ అయితే దర్శకులు శంకర్ వలన చాలా రకాల నెగెటివ్ వైబ్రేషన్స్ అయితే వస్తున్నాయి. గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ ఎంతవరకు ఫినిష్ అయ్యింది అనే విషయంలో ఇప్పటివరకు సరైన క్లారిటీ లేదు. అసలు సినిమాను స్టార్ట్ చేసినప్పుడు ఈపాటికి విడుదల చేయాలని కొన్ని టార్గెట్స్ ఫిక్స్ చేసుకున్నారు. కానీ టార్గెట్స్ ఎన్ని క్రియేట్ చేస్తున్న కూడా సినిమా షూటింగ్ మాత్రం ఫినిష్ కావడం లేదు. ఇక కనీసం థమన్ ద్వారా సాంగ్స్ తో ప్రమోషన్స్ అయినా పెంచాల్సిన బాధ్యత ఉంది. కానీ ఆ మ్యూజిక్ డైరెక్టర్ ఇటీవల కాలంలో రొటీన్ ట్యూన్స్ తో ఉన్న బజ్ తగ్గిస్తున్నాడు అనేలా కామెంట్స్ కూడా వస్తున్నాయి. గేమ్ ఛేంజర్ నుంచి ఇటీవల విడుదలైన జరగండి సాంగ్ అంతగా బజ్ క్రియేట్ చేయలేదు. అంతే కాకుండా చాలా రకాల ట్రోల్స్ కూడా వచ్చాయి. అసలు ఏమాత్రం ఫర్ఫెక్ట్ గా అనిపించని లిరిక్స్ తోనే డిసప్పాయింట్ చేస్తున్నారు అనే విధంగా కూడా కామెంట్స్ వస్తున్నాయి. అయినప్పటికీ చిత్ర యూనిట్ అదే పాటను విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారు. తప్పకుండా మెల్లమెల్లగా సాంగ్ నచ్చుతుంది అని కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. అంతే కాకుండా ఆ పాటను పాన్ ఇండియా లెవెల్లో గ్రాండ్గా విడుదల చేయాలని కూడా అనుకుంటున్నారు. అందుకోసం దర్శకుడు శంకర్ ఎప్పటిలానే గట్టిగా ఖర్చు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. శంకర్ గతంలో కూడా తన సినిమాల పాటలను కూడా గ్రాండ్ గానే విడుదల చేయించారు. ఇప్పుడు జరగండి పాటను కూడా తెలుగు హిందీ తమిళంలో అందరికీ చేరువయ్యేలా చేయాలని ఒక ఈవెంట్ ద్వారా రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక దిల్ రాజు కూడా శంకరం ఆలోచన తగ్గట్టుగానే ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే సినిమా బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువగా పెరిగిపోయింది. ఇక ప్రస్తుతం అనుకున్న ప్లాన్ ప్రకారం సినిమా షూటింగ్ వీలైనంత తొందరగా పూర్తి చేస్తే బెటర్ అని అభిప్రాయాలు వస్తున్నాయి.

# సంక్రాంతి బాక్సాఫీస్.. ఎవరి బలం ఎంత?




2024 సంక్రాంతి బాక్స్ ఆఫీస్ వద్ద చాలా ఆసక్తికరమైన పోటీ కనిపించబోతోంది. ప్రతి సంక్రాంతికి కూడా టాలీవుడ్ లో రెండు పెద్ద సినిమాలు ఒక మీడియం సినిమా లేదంటే మరొక చిన్న సినిమా పోటీ పడడం చాలా కామన్ గా కనిపిస్తుంది. కానీ ఈసారి సారి కంటెంట్ పరంగా చూసుకుంటే అన్ని సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బలమైన ప్రభావం చూపించే అవకాశం అయితే ఉంది. అసలు ఈ సంక్రాంతికి వచ్చే సినిమాలలో ఏ సినిమా ఏ తరహాలో ఆకట్టుకుంటుంది అసలు ఎవరి బలం ఎంత అనే వివరాల్లోకి వెళితే.. ముందుగా పెద్ద సినిమా అయినటువంటి గుంటూరు కారణంపైనే చాలా మంది ఫోకస్ ఉంది. దీని ఆయుధం మాస్. త్రివిక్రమ్ మహేష్ బాబు కాంబినేషన్లో చాలా కాలం తర్వాత వస్తున్న ఈ సినిమాలో మాస్ కమర్షియల్ ఫార్మాట్లలో కాస్త పొలిటికల్ టచ్ కూడా ఉండనుంది. త్రివిక్రమ్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది కాబట్టి మ్యూజిక్ తో ఏదో విధంగా ఉంది కావలసిన బజ్ క్రియేట్ చేయగలరు. కాబట్టి మాస్ రూట్ లో క్లిక్కయితే ఈ సినిమా నెంబర్ వన్ మూవీ గా చెప్పుకోవచ్చు. ఇక దిల్ రాజు గీతాగోవిందం కాంబినేషన్ రిపీట్ చేస్తూ సంక్రాంతికి బారిగా లాభాలు అందుకోవాలని వస్తున్నారు. సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్కువగా కలిసి సినిమాలకు వెళ్లి వాతావరణ కనిపిస్తూ ఉంటుంది. కాబట్టి సినిమా టైటిల్ ఫ్యామిలీ ఫ్యామిలీ స్టార్ అంటూ దర్శకుడు పరశురాం పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాడు. విజయ్ దేవరకొండ మరొకవైపు మాస్ ను కూడా తనవైపు తిప్పుకోగలడు. ఏదేమైనా కూడా ఈ సినిమా పక్కా ఫ్యామిలీ సినిమాగా రాబోతుంది. ఇక మరొకవైపు యాక్షన్ నమ్ముకుని వెంకటేష్ సైంధవ్ తో వస్తుండగా రవితేజ ఈగల్ సినిమాతో పరాబోతున్నాడు. ఇప్పటికే రెండు సినిమాలకు సంబంధించిన టీజర్స్ ను బట్టి కంప్లీట్ యాక్షన్ ను హైలెట్ చేయబోతున్నట్లు హింట్ ఇచ్చారు. మరి యాక్షన్ బలం ఈ సినిమాలకు ఎంతవరకు కలిసి వస్తుందో చూడాలి. నాగార్జున నా సామి రంగని ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్నారు. సంక్రాంతికి సోగ్గాడే చిన్నినాయన బంగార్రాజు సినిమాలతో సంక్రాంతికి బిగ్గెస్ట్ సక్సెస్ లు చుడిన నాగార్జున ఈసారి కూడా అదే ఫార్ములా తో రాబోతున్నాడు. ఒకవైపు మాస్ ఆడియన్స్ మరొకవైపు ఫ్యామిలీ ఆడియెన్స్ ను తన వైపుకు తిప్పుకోవాలని నాగ్ చూస్తున్నాడు. ఇక ఈ సినిమాలలో అన్నిటి కంటే కాస్త డిఫరెంట్ గా హనుమాన్ సినిమా రాబోతోంది. ఫాంటసీ మూవీ గా రానున్న ఈ సినిమాలో హనుమంతుడి సెంటిమెంట్ బాగానే వాడబోతున్నాడు దర్శకుడు ప్రశాంత్ వర్మ. హిందుత్వ ట్యాగ్ ఏ మాత్రం క్లిక్ అయినా కూడా సినిమా కూడా మంచి కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి సంక్రాంతి ఫెస్టివల్ లో ఎవరి బలం ఏ స్థాయిలో క్లిక్ అవుతుందో.

## వార్నీ.. ఈ పొలిమేర చాలా దూరం వెళ్లేలా ఉందే!




గత వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'పొలిమేర 2' సినిమా భారీ విజయం దిశగా దూసుకుపోతోంది. వారం రోజులు కూడా పూర్తి అవ్వకుండానే చాలా ఏరియాల్లో సినిమాకు బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ నమోదు అయినట్లు బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. పెట్టిన పెట్టుబడికి మూడు రెట్లు కేవలం థియేటర్ల ద్వారా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక పొలిమేర 2 సినిమా యొక్క ఓటీటీ రైట్స్ మరియు శాటిలైట్ రైట్స్ ద్వారా భారీ మొత్తంలో నిర్మాత దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ లెక్కలు చూస్తూ ఉంటే పొలిమేర 2 చాలా దూరం వెళ్లేలా ఉంది అనిపిస్తుంది. అంతే కాకుండా పొలిమేర 2 కి సూపర్ హిట్ రేంజ్ లో కలెక్షన్స్ నమోదు అవుతున్న నేపథ్యంలో పొలిమేర 3 కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి పొలిమేర భారీ వసూళు రాబడుతూ, ముందు ముందు మరిన్ని పార్ట్ లు రాబోతున్న నేపథ్యంలో చాలా దూరం ఈ జర్నీ సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి అంటూ సినీ వర్గాల వారు మరియు మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. పొలిమేర మొదటి భాగం ను ఓటీటీ ద్వారా నేరుగా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ఇప్పుడు ఆ పార్ట్ ని కూడా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో తెగ చూస్తున్నారు. నవంబర్ 3న కీడా కోలా సినిమాతో పాటు వచ్చిన పొలిమేర 2 సినిమా కి మంచి వసూళ్లు వస్తున్నాయి. టాక్ పరంగా కీడా కోలా కి మంచి రివ్యూలు వచ్చాయి. కానీ వసూళ్లు మాత్రం పొలిమేర 2 కి రావడం అందరికీ ఆశ్చర్యం ని కలిగిస్తున్నాయి. మొత్తానికి పొలిమేర 2 సినిమా ను చిన్న సినిమాల్లో పెద్ద సినిమాగా మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. లాంగ్ రన్ లో పొలిమేర 2 సినిమా రూ.10 కోట్ల వసూళ్లు సాధించే అవకాశాలు ఉన్నాయి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.